



# కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

8లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 18, డిసెంబర్ 2022 16 పేజీలు

# చీటర్ చిక్కాడు



**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** బతకడానికి వచ్చి రైతుల బతుకులే పునాదులుగా అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న ఓ బడా ఆంధ్రా రియల్టర్ పాపం ఎట్టకేలకు పండబోతోంది. వంద గొడ్లను తిన్న రాబంధు ఒక్క గాలి వానకే నేలకూలినట్లుగా సర్కార్ శాఖలనే చీటింగ్ చేసిన వ్యవహారం ఈ వలస వ్యాపారిని కటకటాలపాలు చేయబోతోంది. ఏదులాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి పేరుతో నకిలీ ముద్రలు తయారుచేసి కార్యదర్శి సంతకాలు కూడా ఫోర్జరీ చేసి తాను చేసిన కబ్జాలపై దొడ్డిదారిన తనకు తానే రాజముద్ర వేసుకున్న అతి తెలివే అతనిని ఇప్పుడు అడ్డంగా పట్టించింది. పవిత్రమైన పంట కాలువను మురుగు కాలువగా చూపెట్టి అక్కడ కూడా ఇదే ముద్రను వాడిన ఈ ముదురు వ్యాపారిని ఆన్‌లైన్‌లో చెక్కు చెదరని ఆధారాలు అధికారుల విచారణ సాక్షిగా దోషిగా నిలబెట్టబోతున్నాయి. ఫోర్జరీ సంతకాలతో ఏకంగా 176 రిజిస్ట్రేషన్లు చేయించిన వ్యవహారం వెలుగు చూడటం సంచలనంగా మారడంతో నకిలీ ముద్రలపై పంచాయతీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నారు.

2వ పేజీలో...

**ఒకే ముద్ర... 176 రిజిస్ట్రేషన్లు**




- పంచాయతీ ముద్రలు, కార్యదర్శి సంతకం ఫోర్జరీ
- ఆ సంతకం తనది కాదని తేల్చి చెప్పిన అప్పటి కార్యదర్శి నాగరాజు
- పంట కాలువను మురుగు కాలువగా మార్చుతూ అవే ముద్రలు
- పోలీసులను ఆశ్రయించబోతున్న పంచాయతీ అధికారులు
- ఆంధ్రా రియల్టర్ అరెస్టుతో తేలనున్న కబ్జా భూముల లెక్కలు

## కందాళ గళమిప్పినా...?

- పంట కాలువల కబ్జాలపై కందాళ కన్నెర్ర
- జడ్పీ సమావేశంలో నిలదీసిన ఉపేందర్‌రెడ్డి
- కలెక్టర్ కర్ణన్ బదిలీతో నిలిచిపోయిన సర్వే



**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్**
ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం పంట కాలువ కబ్జాపై అప్పట్లోనే పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి అధికారులను నిలదీశారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం సాక్షిగా ఈ దారుణాన్ని ఎమ్మెల్యే కందాళ అప్పటి కలెక్టర్

# భగ్గుమన్న భద్రాద్రి

- మూడు వద్దు.. ఒకటి ముద్దు
- అందరి మాట ఒక్కటే .. భద్రాద్రి ఏకైక పంచాయతీ
- ప్రభుత్వం ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించాలి : అఖిలపక్షం డిమాండ్
- అఖిలపక్షం ఆధ్వర్యంలో రేపు భద్రాద్రి బంద్‌కు పిలుపు
- భద్రాద్రి పరిరక్షణకు అఖిలపక్షం ఏకతాటిపైకి
- బిఆర్‌ఎస్ నాయకుల తీరుపై మండిపడుతున్న ప్రజాసంఘాలు

**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఏజెన్సీ ప్రాంతంలో భద్రాచలం, సారపాక పంచాయతీలను జనసాంద్రతను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018లో మున్సిపాలిటీలుగా తీర్మానం చేస్తూ రాష్ట్రపతి ఆమోదం మేరకు పంపడం జరిగింది. ఇట్టి ప్రభుత్వ తీర్మానం ట్రైబల్ కౌన్సిల్‌లో ఆమోదం పొందకపోవడంతో తిరిగి పంచాయతీలుగా కొనసాగిస్తూ జీవో నెంబర్ 45 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రిని మూడు పంచాయతీలుగాను, సారపాకను రెండు పంచాయతీలుగాను విభజిస్తూ శుక్రవారం వెలువడిన ఉత్తర్వులపై భద్రాద్రి ఒక్కసారిగా భగ్గుమని ప్రజల నుండి నిరసనలు వ్యక్తమయ్యాయి. భద్రాద్రికి జరుగుతున్న అన్యాయంపై శనివారం "భద్రాద్రి చరిత్రకు చెదలు" శీర్షిక ద్వారా వార్త కథనం ప్రచురించడమైనది. దీనితో జరగబోయే నష్టాన్ని గుర్తించిన భద్రాద్రి ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు,మేధావి వర్గం, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాలు స్వచ్ఛందంగా భద్రాద్రికి జరగబోయే అన్యాయంపై గళమెత్తుతూ ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ సోమవారం పట్టణ బంద్‌కు

2లో...

# అందని పౌష్టికాహారం

- అంగన్‌వాడి కేంద్రాలకు నిలిచిన సరఫరా
- నెలరోజులుగా పప్పులు బంద్
- సక్రమంగా చేరని బియ్యం
- చిన్నారుల్లో పౌష్టికాహార లోపం

8లో..






# చీటర్ చిక్కాడు

(మొదటి పేజీ తరువాయి..)

చెరువు శిఖం భూములు, పంట కాలువలు, ప్రభుత్వ భూములే లక్ష్యంగా కబ్జాలకు పాల్పడిన బడా రియల్టర్ మరో చీకటి కోణం వెలుగుచూసింది. తాను చేసిన కబ్జాలపై తానే రాజముద్ర వేసుకునేలా ప్రభుత్వ శాఖలకు చెందిన ముద్రలు తయారు చేయించుకొని ఫోర్జరీ సంతకాలు కూడా పెట్టుకున్న ఆధారాలు వెలుగు చూస్తుండటం సంచలనం రేపుతుంది. తమకు తెలియకుండానే ఏదులాపురం పంచాయతీ కార్యదర్శి ముద్రలతో పాటు అప్పటి కార్యదర్శి నాగరాజు సంతకాలు కూడా పెట్టించుకున్న వ్యవహారం వెలుగుచూడటంతో అధికారులు సైతం అవాక్కవుతున్నారు. ఆన్‌లైన్ సాక్షిగా అధికారికంగా అందిన సమాచారం ప్రకారం ఒక ముద్రతో ఒకే సంతకంతో ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సదరు రియల్టర్‌కు చెందిన 176 రిజిస్ట్రేషన్లు జరగడం , ఆ సంతకం ముద్రలు నకిలీవి కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. సింహాద్రినగర్ పంట కాలువను మురుగు కాలువగా చూపుతూ తయారు చేసిన అధికారిక పత్రాలలోనూ ఈ నకిలీ ముద్రలే ఉండటంతో ఈ వ్యవహారం చట్టపరమైన విచారణ వరకు వెళ్లింది. ఖమ్మం రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలు కార్పొరేషన్‌లో కొంత కాలం విలీనమై ఉన్న సమయంలో సదరు వ్యాపారి ఈ దుస్సాహసానికి వడిగట్టినట్లు తెలుస్తోంది. మరి కొందరి రియల్టర్లకు కూడా ఈయన నాయకత్వంలోనే నకిలీ ముద్రలు, ఫోర్జరీ సంతకాలతో కూడిన ధృవపత్రాలు అందజేసినట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే ఏదులాపురం పేర పుట్టుకొచ్చిన నకిలీ ముద్రల వెనుక ఈ ఆంధ్రా రియల్టర్ హస్తం ప్రధానంగా ఉన్నట్లు తేటతెల్లమైంది. మరో వైపు సర్వే నెంబర్ 127లో ప్రభుత్వ భూమిని తన వెంచర్‌లో కలిపేసుకున్న సదరు వ్యాపారి లేఅవుట్ పర్మిషన్ల కోసం కూడా ఇవే ముద్రలు వాడినట్లు సమాచారం. అంతటితో ఆగకుండా సింహాద్రినగర్ వద్ద ఏండ్ల తరబడి ఉన్న పంట కాలువను మురుగు కాలువగా మార్చుతూ ఆ కాలువపై కూడా తన కబ్జా పంజా విసిరిన వ్యాపారి ఇందుకు కూడా సంబంధిత అధికారుల సంతకాలతో కూడిన నకిలీ డాక్యుమెంట్లు సృష్టించినట్లు తెలుస్తోంది. కాగా ఈ ముద్రలు, సంతకాలతో తనకు ఎటువంటి సంబంధం లేదని అప్పటి కార్యదర్శి నాగరాజు గగ్గోలు పెడుతుండటం సదరు రియల్టర్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలలో లేఅవుట్, ఇంటి పర్మిషన్లకు వాడిన ముద్రలు, సంతకాలు అధిక శాతం ఇవే ఉండడంతో సదరు ఆంధ్రా రియల్టర్ అక్రమాల బాగోతం ఆలస్యంగానైనా వెలుగుచూసినట్లు అయింది. ఖమ్మం రూరల్ కబ్జాలు కాస్తా ప్రస్తుతం గ్రామ పంచాయతీల చుట్టూ తిరుగుతుండటంతో ఈ కలంకాన్ని కడిగేసుకునేందుకు సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫోర్జరీ సంతకాలతో, నకిలీ ముద్రలతో రిజిస్ట్రేషన్ల కోసం దరఖాస్తు చేయడంతో అవి ఇప్పుడు ఈ అక్రమాలకు చెక్కు చెదరని ఆధారాలుగా మారి ఈ అక్రమార్కుడిని కటకటాలపాలు చేయబోతున్నాయి. ఓ వైపు ప్రభుత్వ భూములు, పంట కాలువల కబ్జాలతో పాటు చివరకు ఫోర్జరీ వరకు తెగబడ్డ సదరు వ్యాపారి ఆగడాలపై ఉన్నతస్థాయి విచారణ దిశగా అడుగులు పడుతుండటం శుభసూచికంగా చెప్పవచ్చు.

# కందాళ గళమిప్పినా...?

(మొదటి పేజీ తరువాయి..)

కర్ణన్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణం స్పందించిన కలెక్టర్ కర్ణన్ విచారణకు గాను ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అయితే ఏదులాపురం చెరువు నుండి మున్నేరు వరకు వెళ్లే పంట కాలువ సగ భాగం పూర్తిగా కబ్జా కావడంతో పాటు కాలువ ప్రాంతంలో ఇండ్లు ఉండటాన్ని చూసి కండ్లు తెరిచారు. అధికారిక నక్షాకు ఈ ప్రదేశానికి అసలు ఆనవాళ్ళు లేకపోవడంతో అధికారులు ఇదే విషయాన్ని కలెక్టర్‌కు నివేదించారు. అయితే అదే సమయంలో



కలెక్టర్ కర్ణన్ కరీంనగర్‌కు బదిలీ కావడంతో ఈ వ్యవహారం తెరమరుగై పోయింది. కాగా కాలువ కబ్జా వల్ల జూన్‌లో కురిసిన వర్షాలకు రూరల్‌లోని శ్రీరాంనగర్ కాలనీ పూర్తిగా నీట మునగడంతో ప్రస్తుత కలెక్టర్ ఈ విషయంపై స్థానిక అధికారులతో మాట్లాడగా కాలువ కబ్జా వాస్తవమేనని, అయితే ఆ ఇండ్లు తొలగిస్తే స్థానికుల నుండి ఆందోళన వ్యక్తమవుతాయని కలెక్టర్‌కు సూచించినట్లు తెలుస్తోంది. ఇండ్లు కూల్చే విషయం మాట ఎలా ఉన్నా కాలువను కబ్జా చేసి వెంచర్లు ఏర్పాటు చేసే సమయంలోఅనుమతులు ఇచ్చిన అధికారులు కాలువ కబ్జాకు పాల్పడిన రియల్టర్‌పై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు లేకపోవడం గమనార్హం.

# భగ్గుమన్న భద్రాద్రి

(మొదటి పేజీ తరువాయి..)

పిలుపునిచ్చారు. అదేవిధంగా జీవోనెంబర్ 45ను తక్షణమే ఉపసంహరించి భద్రాచలంను ఒకే పంచాయతీగా కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా భద్రాద్రి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ చర్యలు తీసుకోవాలని వివిధ రాజకీయ పార్టీలు పాత్రికేయుల సమావేశం నిర్వహించి తెలియజేశారు. మూడు పంచాయతీలు మాకొద్దు ... ఒక పంచాయతీనే ముద్దు అంటూ అనేక మంది ప్రజాసంఘాలు నిరసనలు వ్యక్తం చేశారు. భద్రాద్రిలో ఏ ఒక్కరి నోట చూసినా భద్రాద్రి ఒక్కటిగానే కొనసాగించాలని, అనాలోచిత నిర్ణయాలతో ప్రభుత్వాన్ని అధికారులు తప్పుదారి పట్టిస్తున్నారని ప్రజాగ్రహానికి లోనుకాకముందే ఇటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నారు. భద్రాద్రి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఎంతో ఘనచరిత్ర కలిగిన దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంను పరిరక్షణ కొరకు అవసరమైతే భద్రాద్రి నుండి ఢిల్లీ వరకు సమస్యలను తీసుకెళ్ళి పరిష్కార దిశగా పనిచేస్తామని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర, జిల్లా విభజనల కారణంగా విచ్ఛిన్నమైపోయిన భద్రాచలం డివిజన్ చివరకు ఒక భద్రాచలం పంచాయతీగా మిగిలిందని, ఈ పంచాయతీలో కనీసం చెత్త డంప్‌యార్డ్ కూడా స్థలంలేని పరిస్థితులలో గోదావరి కరకట్టని డంప్‌యార్డ్‌గా మార్చుకుని విధులు నిర్వహిస్తున్నారని, ఇంతటి దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్న పంచాయతీపై ఇంకా కక్ష్య సాధింపు చర్యలుగా మూడు ముక్కలు చేయడం ప్రభుత్వ అనాలోచిత చర్యలకు నిదర్శనం అని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

**ప్రజాభిప్రాయాన్ని గౌరవించని ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి**

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

దక్షిణ అయోధ్య అయిన భద్రాచలం పుణ్యక్షేత్రం యొక్క ప్రాముఖ్యతను తగ్గించేందుకే మూడు పంచాయతీల విభజన చేసిందని, ప్రజానిర్ణయాలు తీసుకోకుండా ఎలాంటి విభజనలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, స్థానిక శాసనసభ్యుడు పొదెం వీరయ్య అన్నారు. అదేవిధంగా సీపీఐ,సీపీయం, బీజేపీ పార్టీలు ఈ విభజనను తీవ్రంగా ఖండిస్తూ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు నుండి భద్రాచలం నియోజకవర్గంపై వివక్ష చూపుతోందని, భద్రాచలం నియోజకవర్గంలో నాలుగు మండలాలను ఆంధ్రా ప్రాంతానికి వదిలేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం, 2018 సంవత్సరంలో గ్రామపంచాయతీ పాలకమండలం కాలపరిమితి ముగియగానే నిర్వహించకుండా ముస్సిపాలిటీ పేరుతో కాలయాపన చేసి హడావిడిగా అనాలోచిత నిర్ణయాలతో జీవోనెంబర్ 45 ఉత్తర్వులు ఇస్తూ ఈ ప్రాంత విశిష్టతతో పాటు భద్రాచలం ప్రాముఖ్యతను నిర్వీర్యం చేసే విధంగా ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. భద్రాచలం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ మాట్లాడుతూ .. సోమవారం మూడు పంచాయతీల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ బంద్ పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు ప్రజాసంఘాలు, మహిళాసంఘాలు, మేధావ వర్గాలు, మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

**-జీవో నెంబర్ 45ను వెంటనే ఉపసంహరించాలి**

**-సీపీఐ రాష్ట్ర నేత రావులపల్లి రాంప్రసాద్**

ఇప్పటికే భద్రాచలంలోని ప్రజలందరూ రాష్ట్ర విభజనలో ఆంధ్రలో







కలిపిన 5 గ్రామపంచాయతీలు తెలంగాణలో కలపాలని అనేక దఫాలుగా ఆందోళన చేస్తే పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం ఆ గ్రామపంచాయతీల సమస్య మరిచి నేడు భద్రాద్రిని మూడు ముక్కలు చేశారని, భద్రాచలం ప్రాంతం ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండా వాస్తవాలు ఆలోచించకుండా మూడు పంచాయతీలు చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. దీనికి నిరసనగా భద్రాద్రి 3 పంచాయతీల జీవోనెంబర్ 45కు వ్యతిరేకంగా సీపీఐ సోమవారం భద్రాచలం బంద్‌కు పిలుపునిచ్చింది. భద్రాచలం పట్టణ ప్రజలు వివిధ రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, సామాజిక సంఘాలు, వ్యాపార వర్గాలు అన్ని వర్గాల ప్రజలు బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

**-దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పట్టణాన్ని చీల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం -సీపీయం**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పట్టణం ఇప్పటికే పాలకుల నిర్లక్ష్యం వలన తీవ్రంగా నష్టపోయిందని, మరలా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలాన్ని మూడు గ్రామపంచాయతీలుగా చీల్చడాన్ని వ్యతిరేకిస్తున్నామని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. నిరసనగా సోమవారం భద్రాచలం బంద్‌కు పిలుపునిచ్చారు. ప్రభుత్వం మరలా పునరాలోచన చేసి భద్రాచలాన్ని మేజర్ గ్రామపంచాయతీగానే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో దీనిపై అన్ని పక్షాలను కలుపుకుని పోరాటాలు నిర్వహిస్తామని, ఈ నెల 28వ తేదీన భద్రాచలం వస్తున్న రాష్ట్రపతి ద్రౌపతిముర్మును కలిసి సమస్యలను వివరించి ధరఖాస్తు ఇస్తామన్నారు. కావున పట్టణ ప్రజలందరూ ఈ బంద్‌ను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

**-భద్రాచలాన్ని 3 గ్రామపంచాయతీలుగా విభజించడం పట్ల ఒరిగేదేమీ లేదు -బీజేపీ**

భద్రాచలం పట్టణాన్ని మూడు గ్రామపంచాయతీలుగా విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల శాఖ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఇది భద్రాచలం అభివృద్ధి ఏ మాత్రం ఉపయోగపడదని బీజేపీ మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు అన్నారు. ఇప్పుడున్న గ్రామపంచాయతీకే డంపింగ్‌యార్డ్ లేక అనేక ఇబ్బం దులు పడుతున్నామని మూడు పంచాయతీలుగా విభజిస్తే అనేక ఇబ్బం దులు పడాల్సి వస్తుందని, భద్రాచలం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవోను ప్రకటించి నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## వ్యకాస బహిరంగ సభను విజయవంతం చేయాలి

*మునగాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

ఈ నెల 29న ఖమ్మంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు జీనయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో మహాసభల గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు ఈ నెల 29 నుండి 31 వరకు ఖమ్మంలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభల సందర్భంగా 29న జరిగే భారీ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షుడు ఆరె రామకృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు కిన్నెర వెంకన్న, నాయకులు నెమ్మాది నాగయ్య, కృష్ణయ్య, మల్లయ్య, సోమయ్య, వెంకటాద్రి, గద్దం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి బహిరంగ సభను విజయవంతం చేయాలి

*అనంతగిరి, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

ఈ నెల 21న ఖమ్మంలో నిర్వహించే టిడిపి భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని టిటిడిపి మండల అధ్యక్షుడు చాపల శ్రీను పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని ఖానాపురంలో ఖమ్మంలో జరగబోవు బహిరంగ సభను విజయవంతం చేయుటకై ప్రచార రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరగబోవు సభతో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు, పార్టీ సానుభూతిపరులు గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు సోమపంగు సహదేవ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్డుకు మోక్షమెప్పుడో?

*మునగాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుకు మోక్షమెప్పుడోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు. మండల కేంద్రంలో 65వ నెంబర్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు లేక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్డుపై ప్రమాదాలు సంభవించినప్పుడే తప్ప మిగిలిన సమయాల్లో దాని ఊసెత్తకపోవడంతో ప్రమాదాలు నిత్యకృత్యమవుతున్నాయి. పోలీస్ స్టేషన్‌కు ఎదురుగానే సర్వీస్ రోడ్డు నిర్మాణంలో లోపం కనిపిస్తున్నా, దీనిపై పలుమార్లు ప్రజలు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి అధికారులతో సంప్రదింపులు చేపట్టినా ఫలితం శూన్యమంటున్నారు. ఇప్పటికే వందలాది ప్రమాదాలు, వదుల సంఖ్యలో మరణాలు సంభవించినట్లు పలువురు పేర్కొంటున్నారు. సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని జిఎంఆర్ అధికారులు ముస్తిందు చేపట్టనివ్వడం లేదని అధికారులు సాకుగా చూపుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు దీనిపై సత్వరమే స్పందించి సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తీర్చాలని పలువురు కోరుతున్నారు

# ఆకతాయిల వికృత చేష్టలకు ఓ నిండుప్రాణం బలి

బచ్చన్నపేట, డిసెంబరు17 ప్రభాతవార్త :

మద్యం మత్తులో ఓ యువకుడు చేసిన బైక్ రైడింగ్ వికృతచేష్టలకు నిండుప్రాణం బలైన సంఘటన బచ్చన్నపేట మండలం చిన్నరామన్‌చర్ల శివారు బచ్చన్నపేట నుంచి ఆలేరు రహదారిలో శనివారం చోటుచేసుకుంది. బచ్చన్నపేట మండలంలో కొన్నె గ్రామానికి చెందిన పాతకోటి లక్ష్మణ్(45)మండలకేంద్రంలో డెకరేషన్ పనిచేసుకుంటు నివాసం ఉంటున్నాడు. ఆదివారం ఓ వివాహం డెకరేషన్ కుదుర్చుకున్న క్రమంలో



శనివారం హైదరాబాద్‌కు వెల్లిపూలను బచ్చన్నపేటకు తీసుకొస్తున్న క్రమంలో యాదాద్రి జిల్లా ఆలేరు మండలకేంద్రానికి చెందిన కుర్రం సాయి వివాహానికి వచ్చి మండలకేంద్రంలో వైన్స్‌ల వద్ద మద్యం బాగాసేవించి పల్సర్ బైక్‌పై రాంగ్‌రూట్‌లో పోయి హైదరాబాద్ నుంచి వస్తున్న లక్ష్మణ్ బైక్‌ను ఢీకొనడంతో లక్ష్మణ్ కాలు పాదం ముక్కలై రోడ్డుపై పడిపోయి తలకు తీవ్రగాయాలయ్యాయి. లక్ష్మణ్‌ను జిల్లా చికిత్స నిమిత్తం తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలిస్తున్న క్రమంలో మార్గమధనయంలో



మృతిచెందాడు. మృతుడికి భార్య దుర్గ, కుమార్తె కిఖిత, కుమారుడు నిఖిల్ ఉన్నారు. రోజువారి కూలీపని చేసుకుని జీవనం సాగించే లక్ష్మణ్ రోడ్డుప్రమాదంలో దుర్మరణం చెందడంతో కుటుంబం రోడ్డునపడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆలేరుకు చెందిన కుర్రం సాయి మద్యం సేవించి వైన్స్‌షాపువద్దనే పలువురిని ఢీకొని పోయాడని అక్కడున్న వారు తెలుపగా, మద్యం మత్తులో చేసిన వికృత చేష్టలకు ఓ నిండుకుటుంబం రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## ఎప్పటికీ ప్రజల గుండెలలో నరేంద్రమోడీ

### - బీజేపీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి

బచ్చన్నపేట, డిసెంబరు17 ప్రభాతవార్త :

గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగినటువంటి ఎన్నికలలో ప్రజలు వరుసగా ఏడవసారి కూడా నరేంద్రమోడీ అధికారాన్నే కోరుకున్నారు. ఈ విజయం గుజరాత్ ప్రజలందరికే కాదు యావత్ దేశం మొత్తం బీజేపీ వైపు అడుగులు వేస్తుంది. ప్రజలు నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి లక్ష్యంగా అధికారాన్ని కోరకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ చేసిన అవినీతిని ప్రజలు వరుసగా ప్రతీ ఒక్క రాష్ట్రంలో బీజేపీకి సపోర్టుగా నిలబడుతున్నారు. అలాగే తెలంగాణలో ప్రజలు కమలంవైపు అడుగులు వేస్తున్నారని వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి



జూకంటి గణేష్, ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, వెంకటేష్, నగేష్, బీజెవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, బీజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయు రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

పాలకుర్తి, డిసెంబరు17 ప్రభాతవార్త :

ఈనెల 21,22,23తేదీలలో సిద్దిపేట లో జరుగనున్న సీఐటీయు నాల్గవ రాష్ట్ర మహాసభలను సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం మండలకేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు సోమన్న హాజరై మాట్లాడుతూ కార్మిక ఉద్యమాలతో సీఐటీయును బలోపేతం చేయాలని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ బడాపెట్టుబడి దారులకు దోచిపెట్టాలని చూస్తున్నాయని తప్ప కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల సంక్షేమంపై దృష్టిలేదన్నారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయడం లేదన్నారు. కార్మికులకు సామాజిక భద్రత చట్టం అమలు చేయాలని 50సంవత్సరాలు దాటిన కారినమకులకు ఆరువేల పెన్షన్ అందించాలన్నారు. సిద్దిపేటలో




జరిగే మహాసభలను కార్మికులందరు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలోసోమయ్య, సమ్మయ్య, ఆంజనేయులు, పరమేష్, ఎండి.అబ్బాస్, ఎండి.మైబు, యాకయ్య, గుంషా పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



దేవరుప్పుల, డిసెంబరు17 ప్రభాతవార్త :

మండలంలోని నూతన గ్రామపంచాయతీ ధర్మగడ్డతండా, ధరావత్ తండా గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు శనివారం ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం చెక్కులనుపంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మీ పథకం పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో గుగులోతు సునీత ఆంజనేయులు, సర్పంచ్ బానోతు గేమనాయక్, గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీలోకి తమ్మడపల్లి వాసి

జఫర్‌గడ్, డిసెంబరు17 ప్రభాతవార్త :



మండలంలోని తమ్మడపల్లి (జి)కి చెందిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలో కేంద్ర కమిటీలోకి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్శిటిలో సమాజశ ాస్త్రంలో పీహెచ్‌డి చేస్తు న్నాడు. వామపక్ష భావజాలం కలిగిన కుటుంబం నుంచి 2002లో ఎస్ఎఫ్ఐలో జాయిన్ అయి వరంగల్ ఉద్యమంలో పనిచేశారు. పై చదువులకోసం ఉస్మానియా యూనివర్శిటీలో చేరి యూనివర్శిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షుడిగా మూడుసార్లు ఎన్నికైనారు. ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడిగా తిరిగి రెండోసారి మూర్తి ఎన్నిక కావడంపట్ల యూనివర్శిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో బలమైన ఉద్యమాలను నిర్మించనున్నట్లు, యూనివర్శిటీలో ఎస్ఎఫ్ఐని చాంపియన్‌గా నిలబెడతానని అన్నారు.




## పైనంపల్లి రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

నేలకొండపల్లి, ప్రభాతవార్త:



పైనంపలి ్ల గ్రామం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలై నా యి. వీరిలో ఒక బాలుడి పరి స్దితి విషమంగా ఉందని స్దానికులు చెప్పారు. ఖమ్మం నుంచి పిల్లలతో ఆటోలో మిర్యాలగూడెం వెళ్తుండగా మార్గమధ్యంలో పైనంపల్లి వద్ద ఆటో డ్రైవర్ వేగంగా వచ్చి స్పీడ్ బ్రేకర్‌ను డీకొట్టడంతో ఆటో పల్టీకొట్టి ఈ ప్రమాదంకు గురైంది. ఈ ప్రమాద సంఘటనను స్దానికులు నేలకొండపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటనా స్దలంకు చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను 108 అంబులెన్స్ వాహనంలో హస్పిటల్‌కు తరలించారు. పోలీసులు కేసు విచారణ జరుపుతున్నారు.

## షర్మిల జన్మదిన వేడుకలు



కామేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వేసే ప్రతి అడుగు ప్రజల కోసమేనని ఆ పార్టీ మండల నాయకులు షేక్ ఫైజుద్దీన్ అన్నారు. జాస్తిపల్లి గ్రామంలో షర్మిల జన్మదిన వేడుకలను ఫైజుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు,అభిమానులు,గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్, హెచ్ఇవో బి.దూప్‌సింగ్, స్టాప్ నర్స్ పుష్పలత, వైద్య సిబ్బంది సమక్షంలో రోగులకు కామేపల్లి పిహెచ్‌సిలో పండ్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో చల్ల లక్ష్మణ్,రాయల వీరభద్రం, బత్తుల లక్ష్మయ్య, కొత్తపల్లి ఉపేందర్, కాశీమల్ల రాములు, చల్ల ఎల్లయ్య, ఎర్రబోయిన కోటయ్య, కంపసాటి శేషయ్య, రాయల రామరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

కామేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పటుపడాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీను యాదవ్ కోరారు. మద్దులపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,ఎస్ఎంసీ కమిటీ ఛైర్మన్ నూకల మల్లయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశం అనంతరం శ్రీను యాదవ్‌కు విద్యార్థులు తమ సమస్యలను ఏకరవు పెట్టుకున్నారు. మధ్యాహ్న భోజన తయారుదారులు వినియోగిస్తున్న సామాగ్రికి తగిన విధంగా డబ్బులు చెల్లించాలని పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీను యాదవ్ డిమాండ్ చేశారు.

## పెద్దలచ్చతండాలో మహాన్నదానం

కామేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



పెద్దలచ్చతండాలో అయ్యప్ప దీక్ష స్వాముల ఇరుముడిలో శనివారం మహాన్నదానం నిర్వహిం చారు.కామేపల్లి, గోపాలపురం, పెద్దలచ్చతండాలలో సుమారు 100మందికి పైగా అయ్యప్పలు కామేపల్లి శివాలయంలో ఇరుముడులు కట్టించుకుని శబరిమలై తరలివెళ్ళారు. లచ్చతండాలో మహాన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సునీత రాందాస్, రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, బానోత్ హరిసింగ్‌నాయక్, అజ్మీర రామదాసు నాయక్, అజ్మీరా హరినాయక్, గింజల నర్సింహారెడ్డి, రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, భూక్యా లాలూనాయక్, అజ్మీర మహేందర్, మోతిలాల్, పాండునాయక్‌లు పాల్గొన్నారు

# 21న జరిగే టిడిపి బహిరంగ సభను జయప్రదం చేయండి




*భద్రాచలం ప్రభాతవార్త:*
నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం భద్రాచలంలోని దత్త రెసిడెన్సి నందు శనివారం నిర్వహించారు. తెదేపా నాయకులు మాట్లాడుతూ .. 21వ తేదీన ఖమ్మంలో జరిగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరిగే బహిరంగ సభకు భద్రాచలం డివిజన్‌లోని 5 మండలాల నుండి సుమారుగా 2000 మంది కార్యకర్తలని తరలించాలని ఈ సమావేశంలో తీర్మానం చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ సమన్వయకర్త కొడాలి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. భద్రాచలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనే కరకట్ట నిర్మించడం జరిగిందని సెంట్రల్ లైటింగ్ భద్రాచలంలో పెట్టింది, అలాగే ప్రతి ఒక్క మండలంలో సిమెంట్ రోడ్లు అనేక రకాలైన అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనే జరిగిందని అన్నారు. సీనియర్ తెలుగుదేశం నాయకులు కుంచాల రాజారాం మాట్లాడుతూ.. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేదని చెప్పే నాయకులకు భద్రాచలంలో తెలుగుదేశం పార్టీ ఉందా లేదా అని స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే పొదెం వీరయ్యని అడిగి తెలుసుకోమని తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉందా లేదా అని వచ్చిన కార్యకర్తలకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండలం ప్రెసిడెంట్, సెక్రటరీ, చర్ల మండలం ప్రెసిడెంట్, సెక్రటరీ, శశిధర్, సమన్వయ కమిటీ సభ్యులు షేక్ అజీమ్, అబ్బినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## పౌర హక్కుల సంఘం ఉభయ రాష్ట్రాల సభను జయప్రదం చేయండి



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*
డిసెంబర్ 24న గుంటూరులో జరుగు పౌర హక్కుల సంఘం 50 వసంతాల ప్రారంభ సభను జయప్రదం చేయాలని పౌర హక్కుల ఉమ్మడి ఖమ్మం జిల్లా సభ్యుడు దుర్గారెడ్డి కోరారు. 50 వసంతాల గోడ పోస్టర్ కరపత్రాన్ని భద్రాచల పట్టణంలో ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రవి అడ్వకేట్ మాట్లాడుతూ.. పౌర హక్కుల సంఘం పౌర ప్రజాస్వామ్యత హక్కుల పరిరక్షణ ప్రస్థానంలో 49 వసంతాలు పూర్తిచేసుకుని 50వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో డిసెంబర్ 24న గుంటూరులో 50 వసంతాల ప్రారంభ సభను గుంటూరు మెడికల్ కాలేజ్ ఎదురుగా ఎన్జీవో కళ్యాణ మండపంలో జరుపుకుంటున్నదని, డిసెంబర్ 2023 వరకు దశలవారీగా అనేక రూపాలలో 50 వసంతాల కార్యక్రమాలను పౌర హక్కుల సంఘం తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర సంయుక్త కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టామని పౌర ప్రజాస్వామ్యవాదులు కార్యక్రమాల్లో పాల్గొన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం జిల్లా నాయకుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు, క్రిస్మస్ కానుకలు పంపిణీ



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*
మండల పరిధిలోని లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, క్రిస్మస్ కానుకలను భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతులమీదుగా శనివారం పంపిణీ చేశారు. తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 77 మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు చెక్కులు, 190 మంది క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ కానుకల ఎమ్మెల్యే చేతులమీదుగా బట్టలు పంపిణీ చేశారు. క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ కానుకలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, తహసిల్దార్ కే.చంద్రశేఖర్, ఎంపీడీవో యం.చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, పిలక వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కణితి రాముడు, తునికి కామేష్, దామెర్ల శ్రీనివాస్, మోతుకూరి శ్రీకాంత్, కొమ్ము రంజిత్‌కుమార్, కెల్లా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి మూడు పంచాయతీలు పట్ల హర్షం



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*
రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు అన్నారు. ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉండాలనే సదుద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని, భద్రాచలాన్ని మున్సిపాలిటీ లేక టౌన్‌షిప్ చేయడానికి గానీ ఇక్కడ చట్టాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు పరిపాలన సక్రమమైన రీతిలో సరైన కాలంలో అందించడానికి చేసిన ప్రయత్నమే తప్ప భద్రాచలం మీద ఎటువంటి విధమైన చెడు అభిప్రాయం కేసిఆర్‌కు లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తరుపున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.నవాబ్, దుమ్ముగూడెం సహాయ కార్యదర్శి ఆదినారాయణ, సోషల్ మీడియాకార్యదర్శిరమేష్ పాల్గొన్నారు.

## మరోసారి ఎన్నికైన వీరయ్యకు సన్మానం



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైనటువంటి భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్యను శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న అధ్యక్షతన పెద్ద ఎత్తున మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకురాలు వసంతాల రాజేశ్వరి, అంజలా సరిత, వడ్లమూరి కుమారి, పినపాక బిబ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, బూర్గంపహాడ్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోనె రేణుక, బూర్గంపహాడ్ ప్రధాన కార్యదర్శి సుగుణ, కొంగ కళ్యాణి, దేవకి, రాణి, కుమారి, స్వరూప, ఎస్‌కే.హసీనా, ఎస్‌కె.నజీమా, ఇల్లందు పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకురాలు జ్యోతి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గోశాల నిర్మాణార్థం విరాళం అందజేత

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించే శ్రీగోకులారామమ్ నిర్మాణార్థం హైదరాబాద్ పట్టణానికి చెందిన బి.హరిప్రసాద్, జ్యోతి దంపతులు రూ.50,116ల విరాళాన్ని దేవస్థాన అదికారులకు అందజేశారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు దర్శనం అనంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## వృకాస ర్రాష్ 3వ మహాసభలను జయప్రదం చేయండి



*బూర్గంపహాడ్ ప్రభాతవార్త :*
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మమాసభలు ఖమ్మం పట్టణంలో జరుగుతున్న మహాసభల్ని జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. డిసెంబర్ 29, 30, 31 తేదీలలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని 29న బహిరంగ సభ వాల్ పోస్టర్లను మండలంలో ప్రతి గ్రామానికి పోస్టులు ఆటో ప్రచారం చేస్తూ ఖమ్మం బహిరంగ సభకి రావాలని లక్ష్మీపురం, మొరంపల్లి, బంజర, చెరువు, సింగాపురం, కృష్ణసాగర్ మొత్తం 46 గ్రామాలలో పోస్టార్‌లను అతికించారు. ఈ కార్యక్రమంలో గుంట్లక కృష్ణ, రాయల వెంకటేశ్వర్లు, అశోక్, బాబు, నరేష్ పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*
ప్రధాని నరేంద్రమోదీపై పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యకలకు నిరసనగా బిజెవైఎం ఆధ్వర్యంలో భారీ ఎత్తున్న పాకిస్తాన్‌కి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనులు చేశారు. పాకిస్తాన్ దేశ జెండాను పాకిస్తాన్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ములిశెట్టి నిఖిల్, యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, ఉపాధ్యక్షులు వోగిరాల సాయి, కార్యదర్శులు సాయిలక్ష్మణ్, ప్రవీణ్, తతలూరి మణికంఠ, నాగరాజు, సాయికిషోర్, అర్జున్, వెంకట్, సుభాష్, కిరణ్, మహేష్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా చైర్మన్‌గా దేవా




*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*
కాంగ్రెస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా సోషల్‌మీడియా అధ్యక్షుడిగా దుమ్ముగూడెం మండలం కే.లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కనుబుద్ధి దేవాను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. నియామకపత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పొదెం వీరయ్య కనుబుద్ధి దేవాకు అందించారు. దేవా మాట్లాడుతూ .. ఈ పదవి రావడానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క, భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అన్ని విదాల కృషి చేస్తానని ఈ సందర్భంగా దేవా తెలిపారు. భద్రాచలంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, బుడగం శ్రీనివాసరావు, సోడి చలపతి, సరెళ్ళ నరేష్, లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, పిలకా వెంకటరమణారెడ్డి, లంకా శివ, తోటమళ్ళ సంగీతరావు, ఉబ్బా వేణు పాల్గొన్నారు.

## డిఐవోగా డా.బాలాజీనాయక్ బాధ్యతలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి (డీఐవో)గా డా.బాలాజీనాయక్ శనివారం బాధ్యతలు చేపట్టారు. దుమ్ముగూడెం పీ.హెచ్.సీ వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న అతనికి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టారు. అలాగే ఆర్ బీ ఎస్కే జిల్లా కో.ఆర్డినేటర్‌గా కూడా డా.బాలాజీనాయక్‌కు విధులను ఉన్నతాధికారులు అప్పగించారు. గత మూడు సంవత్సరాలుగా దుమ్ముగూడెం పీహెచ్‌సీలో (24 గంటల ఆసుపత్రి) ఏజెన్సీలో కరోనా సమయంలో కూడా ఈ ప్రాంత వాసులకు డా.బాలాజీనాయక్ మెరుగైన సేవలందించి ఉన్నతాదికారుల ప్రశంసలను పొంది. డివవోగా బాధ్యతలు స్వీకరించిన డా.బాలాజీనాయక్‌ను పలువురు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది అభినందించారు.

# ట్రాన్స్‌కో ఏడిని సస్పెండ్ చేసి..ఏఈ పోస్టును భర్తీ చేయాలి






## సభలో సభ్యుల డిమాండ్‌నేలపై కూర్చుని నిరసన

### తూతుమంత్రంగా సాగిన మండల సభ..సభ్యుల అసహనం

**చిట్యాల, ప్రభాతవార్త :**
మండల సర్వసభ్య సమావేశాఇకి నిత్యం గైర్హాజరవుతూ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చిట్యాల ట్రాన్స్‌కో ఏడిని సస్పెండ్ చేస్తూ, మండలంలో ఖాళీ ఉన్న ఈ పోస్టును వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సభ్యులు ఏకంగా నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాయలంలో ఎంపిపి దావు వినోద అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పీటీసీ గొర్రె సాగర్ హాజరు కాగా తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రామయ్యలు హాజరయ్యారు. సమావేశానికి ముందు విద్య, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, ఐకేపి, పశుసంవర్ధక శాఖలాంటి పలు శాఖలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత సమావేశంలో ప్రస్తావించిన విద్యుత్ సమస్యలు అలాగే పెండింగ్‌లో ఉన్నాయని, గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్న చందంగా పేరుకుపోయాయని మండిపడుతూ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి, అందుకుతండా సర్పంచ్ సిద్ధంకి భాస్కర్‌లు మండిపడ్డారు. మూడు మూసాలకు ఒకసారి జరిగే సమీక్ష సమావేశానికి ట్రాన్స్‌కో అధికారులు ఎందుకు రావడం లేదని ఆగ్రహించి సమావేశ గదిలో నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. స్పందించిన జెడ్పీటీసీ సాగర్ అదనపు కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఈపోస్టును భర్తీ చేయాలని కోరారు. చెంచుల భూముల వ్యవహారంలో తాసీల్దార్ నివేదిక ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని బావుసింగ్‌పల్లి సర్పంచ్ దామరబోయిన నారాయణ రావు సభ దృష్టికి తీసుకెళ్లారు. చింతకుంటరామయ్యపల్లిలో లబ్దిదారులకు మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. చింతకుంటరామయ్యపల్లిలో లబ్దిదారులకు మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచిచన ఎలాంటి స్పందన లేకపోవడంలో ఆంతర్యం ఏమిటని సర్పంచ్ ముఖిరాల మధు వంశీకృష్ణ సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఈవిషయమై అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకనోవడంలో మండిపడ్డారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని జెడ్పీటీసీ సాగర్ అన్నారు. సర్వసభ్య సమావేశంలో చర్చించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సర్వసభ్య సమావేశంలో చర్చించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు స్వల్ప సంఖ్యలు పాల్గొనడంతో మండల సభ తూతూ మంత్రంగా సాగింది. సభ్యులు మూడు మాసాలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు అసహానానికి గురయ్యారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ఏఈ రవి కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అనిల్, ఎంఈఓ రఘుపతి, ఇంఆచర్జ్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎం మంజుల, సిడిఓ అవంతి, పశుసంవర్ధక శాఖ అధికారిణీ మహతి, వివిధ శాఖల అధికారులు, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.




## పాక్ మంత్రి అనుచిత వ్యాఖ్యాలను ఖండించిన బీపీ నాయక్

**బోనకల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**



ప్రధాని నరేంద్రమోడీ పైన అసభ్యకరమైన, అభ్యంతర వ్యాఖ్యలు చేసిన పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి బిలావల్ భుట్టో వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన తెలంగాణ బీజేపీ ఎస్టీ మోర్చా రష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్ శనివారం తన క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యబద్ధంగా 140కోట్ల మందితో ఎన్నుకోబడ్డ ప్రధానమంత్రి నరేంద్రమోడీ అని అలాంటి మహానీయుడని బూచర్ అను సంబోధిస్తూ భట్టో చాలా తప్పు చేశారని, భారత ప్రధాని జి20ప్రపంచ స్థాయి సమావేశం నిర్వహించి గ్లోబల్ లీడర్స్‌ను ఆతిథ్యం ఇస్తుంటే, పాకిస్తాన్ ఒసామా బిన్ లాడెన్ లాంటి తీవ్రవాధులకు ఆతిథ్యం ఇసునతన్న సంగతిని గుర్తు చేశారు. మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి మార్గంలో నడుస్తూ ఐటీ టెక్నాలజీని పెంపొందిస్తుంటే పాకిస్తాన్ తాలిబన్లకు, జీహదిలను టెర్రరిస్టులను తయారు చేస్తుందనీ, ఐక్యరాజ్యసమితిలో భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం పలు దేశాల మద్దతు భారత్‌కు రావడం చూసి ఓర్వలేకనే పాకిస్తాన్ ప్రధాని నరేంద్రమోడీ పైన భారతదేశంపైన అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. పాకిస్తాన్ ఇతర దేశాలతో శంతిని పెంపొందించాలని బిలావల్ భుట్టోను చైర్మన్‌ను చేస్తే బాధనయత మరిచిపోయి బరితెగిస్తూ మాట్లాడడం భుట్టో అవివేకమని తేల్చి చెప్పారు. బిలావల్ భుట్టో లాంటి వ్యక్తులు ఎంతమంది విమర్శించిన మోదీ ప్రభ భారత శోభ తగ్గిపోదని చెప్పారు.

## ఘనంగా వైఎస్ షర్మిల పుట్టినరోజు వేడుకలు

**ముదిగొండ,డిసెంబర్ 17, ప్రభాతవార్త :**



న్యూలక్ష్మీపురం గ్రామంలో వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పుట్టినరోజు వేడుకలు వైఎస్ఆర్ టీపీ మండల అధ్యక్షులు సామినేని రవి అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామినేని రవి మాట్లాడుతూ.... రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ టీపీ తెలంగాణలో అధికారంలోని వస్తుందని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన షర్మిల తోటే సాధ్యమౌతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూలక్ష్మీపురం గ్రామ శాఖ అధ్యక్షులు సురభి గోపి గౌడ్, పల్లె పొంగు రమేష్, మరికంటి శ్రీనివాసరావు, గ్రానైట్ కార్మికులు అభిమానులు పాల్గొన్నారు.

# మండలసభలో అధికార సభ్యులమధ్య వాగ్వావాదం

**రఘునాథపల్లి, డిసెంబరు17 ప్రభాతవార్త :**
మండల సర్వసభ్య సమావేశంలో అధికార బీఆర్‌ఎస్ ఎంపీటీసీ, సర్పంచ్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. శనివారం మండలకేంద్రంలోని రైతువేదికలో జరిగిన మండలసభ ఎంపీపీ మేకల వరలక్ష్మి అధ్యక్షతన జరుగగా అధికారులు గైర్హాజరయ్యారు. ఈ క్రమంలో మేకలగట్టు ఎంపీటీసీ బానోతు భిక్షపతినాయక్ తనపై తహసీల్దార్‌కు అక్రమ కేసు బనాయించి తన వారసత్వ భూమిని ఇతరుల పేరుమీద బలవంతంగా మార్పిడి చేయించాడని ఇట్టి విషయంపై నేను నిలదీస్తానని ముందే పసిగట్టి సభకు గైర్హాజరయ్యారని మాట్లాడుతుండగా ఇంతలో స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ కల్పించుకుని వ్యక్తిగత విషయాలను సభలో మాట్లాడవద్దని వారించారు. ఈక్రమంలో భిక్షపతి నాయక్ మాట్లాడుతూ సర్పంచ్ శివకుమార్ ప్రజాసమసనయలపై మాట్లాడాలని తహసీల్దార్ తరున తాను వకాల్తా పుచ్చుకోవడం ఏమిటని ఘాటుగా స్పందించారు. ఇదేవిషయమై ఇరువురి మధ్య కొంతమేర గలాటా జరిగింది. దీంతో ఎంపీపీ, ఎంపీడీవో కల్పించుకుని ఇరువురిని శాంతింప చేశారు.






డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్‌కి తహసీల్దార్ వెళ్లాడని తెలిపారు.

**తూతూమంత్రంగా మండలసభ..:**
గ్రామాల సమస్యలను పరిష్కరించేందుకు మూడునెలలకోమారు నిర్వహించే రఘునాథపల్లి మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలు గాలికొదిలేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాయ్ బిస్కెట్ కోసమే అన్నట్లు తూతూమంత్రంగా జరిగింది. యాసంగి పంటకు తరుచూ కరెంట్‌పోతే పొలాలు ఎలా దున్నాలి, రోజుకు పదిసార్లు ట్రిప్పవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని విద్యుత్ ఏఈ రాహుల్‌ను పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నిలదీశారు. పంచాయతీల తీర్మాణాలు లేకుండా గ్రామాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు రెడ్కో సంస్థకు అనుమతులు ఎలా ఇచ్చారని సర్పంచ్ పోకల శివకుమార్ ప్రశ్నించారు. ఇందుకు అది స్టేట్‌పాలసీ అని తాము ఏమీచేయలేమని ఎంఈపడీవో వెంకటేశ్వర్లు వివరించారు. బస్టాండ్ వద్ద సులభ్ కాంప్లెకన్స కోసం రూ.40వేలు డీడీ చెల్లించి యేడాది గడిచినా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో హషీం, ఎంపీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్, విద్యుత్ ఏఈ రాహులన, వైస్ ఎంపీపీ రంగమ్మ, ఎంపీటీసీలు పేర్ని ఉష, రచ్చ సోమనాథ్, సర్పంచ్‌లు వెంకట్‌నాయక్, భాను సూర్య, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

## 18 వీధి లైట్లు వితరణ



**బోనకల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**
గోవిందాపురం గ్రామానికి చెందిన ఎన్‌ఆర్ఐ భాగం రాకేష్ గ్రామపంచాయితీకి 18 విధులైట్లను వితరణగా శనివారం అందజేశారు సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి హిమబిందు, భాగం రాకేష్ తండ్రి రాధాకృష్ణమూర్తి, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గండమల చుక్కారావు, రైతు కోఆర్డినేటర్ భాగం మధుసూదన్‌రావు, టీఆర్ఎస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, కావూరి వెంకట్రావు, షేక్ ఫకీర్ సాహెబ్, గ్రామ సొసైటీ వైస్ చైర్మన్ కావూరి శంకర్‌రావు, మేదరమట్ల హన్మంతరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాగం పాపారావు, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వక్కంతల త్రినాథ్, షేక్ రంజాన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేషన్‌షాపును తనిఖీచేసిన జిల్లా కలెక్టర్

**జనగామ రూరల్, డిసెంబరు17 ప్రభాతవార్త :**
సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జనగామ మండలం అడవికేశ్వాపూర్ గ్రామంలోని రేషన్‌షాపును జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తనిఖీ చేసి వినియోగదారులకు అందుతున్న సేవలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకంగా బియ్యం పంపిణీ చేయాలని ఆయన అన్నారు. రేషన్‌దుకాణాలలో నిబంధనల ప్రకారం అన్ని ఉన్నాయా అని తెలుసుకున్నారు. బయోమెట్రిక్, ఐరిష్,మాస్టర్‌స్టాకన వివరాలను సంబంధిత డీలర్‌ను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారుల పౌరసేవల చార్టును



పరిశీలించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బియ్యం పంపిణీ చేయాలన్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా సివిల్‌సప్లయ్ అధికారిణి ఎం.రోజారాణి, రేషన్‌షాపు డీలర్ పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

**- టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు**

*సుజాతనగర్, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:*

బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, అందరికీ న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు అన్నారు. శనివారం సుజాతనగర్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... టిక్కెట్ల కేటాయింపులో బీసీలకు అన్యాయం జరగదని ఏఐసీసీ అధ్యక్షుడు హామీ ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరగదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఎనిమిదేళ్ల టెరాస పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీ రిజర్వేషన్, దళితులకు 3 ఎకరాలు భూమి, దళితుల నిధుల పక్కదారి, గిరిజనులకు పోడు పట్టాల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో అన్ని వర్గాలకు సమ న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు.



## జాబ్‌మేళాకు విశేష స్పందన

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:*




మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో టాస్క్, కెరీర్ గైడెన్స్ సెల్, ఈడీ సెల్ ఆధ్వర్యంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ... దేశంలో 70 శాతం మంది యువత ఉన్నారని, విద్య, వైద్యం ఉద్యోగ అవకాశాలు ఏ దేశంలో ఎక్కువగా ఉంటాయో ఆ దేశం అభివృద్ధి పరంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, నైపుణ్యమైన శిక్షణ తరగతులకు హాజరై ఉద్యోగ అవకాశాలను ఈ తరం యువత అందిపుచ్చుకోవాలని కోరారు. 140 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, శ్రీలత, అంజని, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డీఏవో

*చండ్రుగొండ, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:*



జిల్లా వ్యవసాయ అధికారి కొర్సా అభిమన్యుడు తిప్పనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు ధాన్యం తేమ శాతం 17 ఉండేలా కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలని సూచించారు. తూకం విషయంలో అవకతవకలు లేకుండా చూడాలని సంబంధిత పీపీసీ ఇంచార్జికి సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏడీఏ లాల్‌చంద్, టెక్నికల్ ఏవో దీపక్ ఆనంద్, గానుగపాడు ఏఈవో శ్రీనివాస్, పీపీసీ ఇంచార్జి నరేష్, రైతు సోదరులు పాల్గొన్నారు.

## ఉది మెరిట్, ఎంపికైన జాబితా

*కొత్తగూడెం, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కోసం 48 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి నేరుగా ముఖాముఖి పద్ధతిన దరఖాస్తులను ఈనెల 15వ తేదీ వరకు స్వీకరించారు. అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో నెలకు రూ.19,500 చొప్పున ఐదు నెలల పాటు ఉద్యోగం ఉంటుందని, వాక్ ఇన్ ఇంటర్వ్యూకి సంబంధించిన తుది మెరిట్ జాబితా, నిరాకరణ జాబితా, ఎంపికైన అభ్యర్థుల జాబితాను అభ్యర్థుల సందర్శన నిమిత్తం జిల్లా వెబ్‌సైట్‌లో, డీఎంహెచ్‌వో కార్యాలయం నోటీసు బోర్డులో ఉంచినట్లు తెలిపారు. ఎంపికైన వారు 19వ తేదీన ఉదయం 10.30 గంటలకు విద్యానగర్‌కాలనీలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో జరిగే కౌన్సిలింగ్‌కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని డీఎంహెచ్‌వో జేపీఎల్ శిరీష తెలిపారు.

## కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఏవో

*సుజాతనగర్, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:*



జిల్లా వ్యవసాయ అధికారి కొర్సా అభిమన్యుడు సుజాతనగర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు ధాన్యం తేమ శాతం 17 ఉండేలా కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలని సూచించారు. తూకం విషయంలో అవకతవకలు లేకుండా చూడాలని సంబంధిత పీపీసీ ఇంచార్జికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి నర్మద, ఏఈవోలు శరత్, నరసింహారావు, సొసైటీ ఇంచార్జి సైదులు, శివ, రైతులు చింతాల నాగయ్య, లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్ఎంఎంఎస్ రాత పరీక్ష

**- 3 కేంద్రాలు... 665 మంది విద్యార్థులు**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:*

జిల్లాలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) రాత పరీక్ష ఈ నెల 18వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు డీఈవో సోమశేఖరశర్మ తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతుంది. దీని కోసం జిల్లాలో 3 కేంద్రాలు ఏర్పాట్లు చేశారు. ఈ పరీక్షకు 665 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. బాబుక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు చేశారు. ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వ పరీక్షల సహాయ సంచాలకులు మాధవరావు - 9989027943 నంబర్‌కు సంప్రదించాలని, విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

## విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:*



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సింగరేణి సహకారంతో నెలకొల్పిన స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ద్వారా కోల్‌బెల్టు జిల్లాల స్థాయి ర్యాలీలో పాల్గొని ఉత్తమ క్యాంపుఫైర్ అవార్డును అందుకున్న విద్యార్థులకు హెచ్ఎం జ్యోతిరాణి చేతుల మీదుగా డిక్షనరీలను శనివారం అందించారు. ఈ సందర్భంగా జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ఆమె మాట్లాడారు. తొలిమెట్టు, పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల ప్రగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, దివ్యాంగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గుండపనేని సతీష్, టీచర్లు ఇన్నయ్య, సరస్వతి, కల్యాణిలు పాల్గొన్నారు.




## తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనించి చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలి

**- చండ్రుగొండ ఎస్సై విజయలక్ష్మీ**

*చండ్రుగొండ, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:*



తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని చండ్రుగొండ ఎస్సై విజయలక్ష్మీ అన్నారు. మండలంలోని తిప్పనపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల సహకారం అందించాలని, క్రమశిక్షణ ద్వారా విద్యార్థులు మంచి ప్రగతిని సాధిస్తారని అన్నారు. ఎంఈవో సత్యనారాయణ మాట్లాడుతూ... విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో నిర్వహించే సమావేశానికి తప్పని సరిగా హాజరుకావాలని, పిల్లల ప్రగతిని ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని కోరారు. పిల్లలు ప్రతిరోజు పాఠశాలలకు ఏకరూప దుస్తులు వేసుకొని హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ఆనంద్, ఎస్‌డీ రసూల్, ఉప సర్పంచ్ రామారావు, ఎస్ఎంసీ చైర్మన్ దావూద్, పాఠశాల హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం బెల్టులు, టైలు అందించారు.

## మహంకాళి అమ్మవారి గుడిలో ధ్వజస్తంభ ప్రతిష్ట

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*కొత్తగూడెం, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:*



అమ్మవారి దయవల్ల కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో మహంకాళి అమ్మవారి ఆలయంలో ధ్వజస్తంభం పునః ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఆలయ పూజారి నరేందర్, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, పరమేష్ యాదవ్, వేముల ప్రసాద్, మాదా సత్యవతి, విజయ్, సత్యనారాయణచారి, బీఆర్ఎస్ నాయకులు యూసుఫ్, మాదా శ్రీరాములు, తాండ్ర శ్రీరాములు, తాండ్ర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జెడ్పీ సమావేశం

*కొత్తగూడెం, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈవో విద్యాలత ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు, గౌరవ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.




## మహిళలకు ఆటల పోటీలు

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:



ఈ నెల 23వ తేదీన జరిగే సింగరేణి డే వేడుకలను పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియాలో జీఎం జక్కం రమేష్ ఆదేశాల మేరకు ఎస్వోటు జీఎం ఆర్.నారాయణరావు పర్యవేక్షణలో గౌతంపూర్, రామవరం సేవా సభ్యులు, గౌతంపూర్, రామవరం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలు చాలా ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సీనియర్ పీవోలు సుధాకర్, ఎం.శ్రావణ్‌కుమార్, కో ఆర్డినేటర్ సాగర్, రాజశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, వినయ్, బన్ను, ఫాతిమా రజాక్, సేవా సెక్రటరీలు అనీత, ఆదిలక్ష్మి, సేవా సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ములకలపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :

చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన సంఘటన మోటుగూడెంలో శనివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్టేషన్ హౌజ్ ఆఫీసర్(ఎస్‌హెచ్‌వో) తిరుమలరావు తెలిపిన వివరాల ప్రకారం...మోటుగూడెం గ్రామానికి చెందిన కోండ్రు వీరాస్వామి ద్విచక్రవాహనంపై పత్తిచేనుకు వెళుతుండగా గ్రామశివారులో వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వీరాస్వామిని కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శనివారం మృతిచెందినట్లు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు ఎస్‌హెచ్‌వో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**ప్రెషర్స్‌డే వేడుకలలో ప్రిన్సిపల్ భగఢీత**

ఏటూర్‌నాగారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశా లను రంగురంగుల పూలతో, ముగ్గులతో అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ భగఢీత మాట్లాడుతూ విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యాక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి ఎఫ్ఏసి ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్, అశోక్ కుమార్, అధ్యాపకులు పవణ్ రాజ్, అనీల్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, వెంకటేష్, శంకర్, నరేష్, భిక్షం, ఉపేందర్, శ్వేత, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లలకు చిరు కానుక ' కళ్యాణ లక్ష్మీ'

ఏటూర్‌నాగారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడ పిల్లలకు కళ్యాణ లక్ష్మీ,షాదీ ముభారక్ పధకం ద్వారా వివాహానికి ఆర్ధిక సహాయం అ ందించే విధంగా ముఖ్య మంత్రి కేసీఆర్ ఈ పధకాన్ని ప్రవేశ పెట్టారన్నారుజెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభాకర్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఏటూర్‌నాగారం మండలానికి చెందిన 17మంది లబ్దిదారులకు రూ. 17 లక్షల 272 విలువైన చెక్కులను



అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు పెళ్లిళ్ల భారంతగ్గి ందన్నారు. ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఆర్ధిక చేయూతగా సీఎం కేసీఆర్ ఈ పధకాన్ని ప్రవేశా ఎట్టారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్లనిదులను సంక్షేమ పధకాల కోసం ప్రభుత్వం వెచ్చిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, ఎంపిటీసీ కుమ్మరి స్వప్న చంద్రబాబు, మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు మహేష్ గౌడ్, జాడి భోజారావు తదితరులన్నారు.

# నరకప్రాయం

## ప్రయాణికుల ప్రాంగణం !!

**-అసౌకర్యలతో అవస్థలు పడుతున్న ప్రయాణికులు**

**-పలు దఫాలుగా అధికారులకు చెప్పిన పట్టింపు ఏది ..?**

**-కంట్రోలర్‌ను నియమించకపోవడంతో లోపలకి రాని బస్సులు**

**-లక్షలు వెచ్చించి లక్షణంగా వదిలివేసారనే ఆరోపణ**

**-నిరుపయోగంగా మారిన మరుగుదోడ్లు**

తాడ్వాయి, ప్రభాతవార్త ::

ప్రయాణికుల కోసం నిర్మించిన ఆర్టీసీ బస్‌స్టాండ్ నరక ప్రయాణంగా మారింది అంటున్నారు. మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చిన ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉండేందుకు ఉంచిన బస్‌స్టాండ్ ప్రాగణం అధ్వానంగా మారింది. మరమ్మత్తులు చేయించలేదు. ఎగువ ప్రాంతం నుంచి బోర్ల నీటిని కొందరు ఇళ్ళ నుంచి వృధ్ధగా వదిలి వేస్తున్నారు. ఆ నీరంతా బస్ స్టాండ్ ప్రాంగణంలోకి వచ్చి నిల్వ చేరుతుంది. దీంతో బురదమయంగా మారుతుందని అంటున్నారు. గుంటలు గుంటలుగా ప్రాంగణం అంతా మరీ అధ్వనంగా మారుతుంది. ప్రయా ణికులు నడవలేని విధంగా నరకప్రా యంగా అయ్యింది. ఈ విషయాన్ని ఆర్టీసీ అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. కనీసం మండల కేంద్రంలోని అభివృద్ధి అధికారులైన పట్టించుకుని బస్‌స్టాండ్ ప్రాంగణంలోకి నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదీ ఇలా ఉండగా ఆర్టీసీ కంట్రోలర్‌ను నియమించ కపోవడంతో హన్మకొండ నుంచి మంగపేట, ఏటూరునాగారం, భద్రాచలం, రాజమండ్రి, వెంకటాపురం వెళ్ళే బస్సులు బస్ స్టాండ్ లోపలికి రాకుండా పోతున్నాయి. బస్సుల కోసం బస్ స్టాండ్‌లో వేచి ఉన్న ప్రయాణికులు



ఇబ్బందులు పడుతున్నారు. కంట్రోలర్‌ను నియమించి నట్లయితే బస్సులు లోపలికి వచ్చే విధంగా నియంత్రణ చేస్తారు. ప్రయాణి కులకు సౌకర్యంగా ఉంటుంది. లక్షలాది రూపాయలను వెచ్చించి బస్ స్టాండ్‌ను నిర్మించి పట్టించుకోక పోవడంతో ఆర్టీసీ ఉన్నత అధికారులు లక్షణంగా వదిలి వేసారనే ఆరోపణలు వస్తున్నాయి. బస్‌స్టాండ్‌లో మరుగు దొడ్లను వాడకంలోకి తేవాలని విద్యుత్ సౌకర్యన్ని ఏర్పాటు చేయాలని బస్ స్టాండ్ ప్రాంతం శుభ్రం చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సీతక్క

**ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి**

**కొనుగోలు కేంద్రాలపై అధికారుల నిర్లక్ష్యం**

**మహిళలు ఆర్థికంగా ఎదగాలి.**

**ఎమ్మెల్యే సీతక్క**

మంగపేట డిశంబర్17, ప్రభాతవార్త



మంగపేట మండలంలోని కమలాపురంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క శనివారం ప్రారంభించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాని సీతక్క డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలో అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుమతులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికే గత నెలలోనే అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుమతులు ఇచ్చి కేవలం కమలాపురం ఐకేపీ కొనుగోలు కేంద్రానికి అనుమతులు ఇవ్వలేదని ఈవిధంగా



ఇబ్బందులకు గురి చేస్తే మహిళలు ఏవిధంగా కొనుగోలు చేస్తారని సీతక్క ప్రశ్నించారు.

గత 4సంవత్సరాలుగా కమలాపురం ఐకేపీ కేంద్రానికి అధికారులు అనుమతులను ఆలస్యంగా ఎందుకు ఇస్తున్నారు. ప్రతీ సారీ నేను అధికారులకు అనేక సార్లు ఫోన్ చేసి గొడవ పెడితేనే అనుమతులు ఇస్తున్నారని ఎందుకు అధికారులకు మహిళల పట్ల ఇంత ధారుణంగా వ్యవహరిస్తున్నారని సీతక్క ప్రశ్నించారు అధికారుల

**బాదిత కుటుంబాలను పరామర్శించిన సీతక్క.**

-మంగపేట మండలంలోని భోరునర్సాపురం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు మూగల బుచ్చయ్య, కావుల పుల్లమ్మ స్వర్గస్తులైనారు వారి కుటుంబాలను ములుగు ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. వారి సరిస్థితి తెలుసుకుని వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు.

**మానవత్వం చాటుకున్న సీతక్క.**

మంగపేట మండలంలో పలు కార్యక్రమాలకు హాజరైన సీతక్క తిరిగి వెళ్ళుతున్న క్రమంలో మల్లూరు చుంచుపల్లి గ్రామాల మధ్య ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళ్ళుతూ ప్రమాధవ శాత్తు ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడటంతో వారికి తీవ్ర గాయాలు కావడంతో వారిని గమనించిన సీతక్క వాహనాన్ని ఆపి వారిని వారికి తగిలిన గాయాలను పరిశీలించారు. గాయాలి తీవ్రంగా తగలడంతో ఆమె వాహనంలోనే మంగపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మానవత్వం చాటుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పూజారి సురేందర్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్‌ఖాన్, యూత్ కాంగ్రేస్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టరుశెట్టి గౌతంకుమార్, కమలాపురం గ్రామ కమిటీ అధ ్యక్షులు వేమా రవి, చింతా పున్నారావు, బండారి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అయ్యోరి యానయ్య, కొంకతి సాంబశివరావు, కిసాన్‌సెల్ అధ్యక్షులు చౌళం వెంకటేశ్వర్లు, ఎస్టీసెల్ మండల అధ ్యక్షులు చాద మల్లయ్య, ముత్తినేని ఆదినారాయణ, యూత్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల సోషల్ మీడియా ఇంచార్జి కర్రి నాగేంద్రబాబు, సీతక్క యువసేన మండల అధ్యక్షులు సిద్దాబత్తుల జగదీష్, పీఎసిఎస్ డైరెక్టర్ బాలక్రిష్ణ, కారుబోతుల నర్సయ్య, చింతా సంపత్, తాలూకా సంపత్, పాల్గొన్నారు.

# అందని పౌష్టికాహారం..!

## అంగన్‌వాడీ కేంద్రాలకు నిలిచిన సరఫరా
## నెల రోజులుగా పప్పు,పాలు బంద్
## సక్రమంగా చేరని బియ్యం
## చిన్నారుల్లో పౌష్టికాహార లోపం

కరకగూడెం,ప్రభాతవార్త:

పౌష్టికాహార లోపం చిన్నారులను బలహీనంగా మారుస్తుంది. చిన్నారుల్లో పౌష్టికాహార నివారణకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరేళ్ల లోపు చిన్నారులు, గర్భిణుల, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నా ప్రయోజనం లేకుండా పోతుంది. బలవర్ధక ఆహారం అందించేందుకు రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా పలువురు చిన్నారులు ఎత్తుకు తగిన బరువు లేక పోవడం, బరువుకు తగ్గఎత్తు లేక పోవడం, వయస్సుకు తగిన బరువు లేక పోవడం, తీవ్ర పోషణ లోపంతో ఉన్నవారి సంఖ్య తగ్గని పరిస్థితి కనిపిస్తుంది ,అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేయాల్సిన పప్పు, పాలు, కోడిగుడ్లు మండలంలో సక్రమంగా అందించక పోవడమే కారణంగా తెలుస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాలకు పప్పు. పాలు, రాష్ట స్థాయిలో ఎంపిక చేసిన వారి నుంచే సరఫరా అవుతుంటాయి. నవంబర్‌లో వీటి సరఫరా నిలిపివేశారు. కొత్తవారికి కంది పప్పు, పాల సరఫరా బాధ్యతలు అప్పగించడంలో జరిగిన జాప్యం వల్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో పప్పు, పాలు అయిపోగా అబ్దిదారులకు అందించడం లేదు. సెప్టెంబర్, అక్టోబర్‌లో సరఫరా చేసిన సరుకులతోనే నవంబర్ నెలకు సర్దుబాటు చేసుకున్నారు. డిసెంబర్‌లో ఇప్పటికీ అంగన్‌వాడీ కేంద్రాల్లో కందిపప్పు, సరఫరా కాలేదు. పాలు మాత్రం ఇప్పుడిప్పుడే సరఫరా చేస్తున్నట్లు చెబుతున్నారు. వీటితోపాటు రేషన్ షాపుల ద్వారా సరఫరా కావాల్సిన బియ్యం కూడా అంగన్ వాడీ కేంద్రాలకు అందించడం లేదు. చిన్నారులకు అందాల్సిన పౌష్టికాహారం సక్రమంగా సరఫరా కాక పోవడంతో పోషణ లోపాలు పెరుగుతున్నాయి.

**లోపంతో చిన్నారులు**

కరకగూడెంమండల పరిదిలో 48 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి, మూడేళ్లలోపు చిన్నారులకు నెలకు 16 గుడ్లు, బాలామృతం, మూడేళ్ల నుంచి ఆరేళ్ల వరకు రోజుకో గుడ్డు, పౌష్టిక విలువలతో కూడిన భోజనం అందజేయాల్సి ఉంటుంది. సరుకుల సరఫరాకు ఆటంకం ఏర్పడితే చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారం అందలేని పరిస్థితి ఇప్పటికే చాల మంది చిన్నారులు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిన్నారులకు సరుకులు అందేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు..



## శిథిలావస్థలో ఉన్న పాఠశాల పునఃనిర్మాణం

### -పూర్వవిద్యార్థుల చేయూత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

దుమ్ముగూడెం గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న సీఎస్ఐ పాఠశాల స్థానంలో ఒక నూతన తరగతి గదిని నిర్మించడానికి పూర్వ విద్యార్థులు పూనుకున్నారు. దుమ్ముగూడెంలో సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా దుమ్ముగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సీఎస్ఐ పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న దుమ్ముగూడెం గ్రామంలో సీఎస్ఐ పాఠశాలలో 1980లో 5వ తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులందరూ కలిసి పాఠశాల గదులను నిర్మించాలనే సంకల్పంతో శనివారం సీఎస్ఐ పాఠశాల ఆవరణను శుభ్రపరిచారు. ఫిబ్రవరి 23లోపు పాఠశాల భవనాన్ని నిర్మిస్తామని, వచ్చే విద్యసంవత్సరంలో ప్రాథమిక పాఠశాల తరగతులు ప్రారంబించేలా భవన నిర్మాణాన్ని తీర్చిదిద్దుతామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్రపాటి సూర్యప్రకాశరావు, డేగల ఇమానియల్, చిట్టిమళ్ళ విద్యాసాగర్, ఎం.డీ.జానిపాషా, ఐశెట్టి శంకర్‌రావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నెం సత్యనారాయణమూర్తి, పాల్గొన్నారు.



# అంతర్ జిల్లా దొంగను అరెస్ట్ చేసిన భద్రాచలం పోలీసులు

### -15 తులాల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి పూజా పాత్రలు, 2.30 లక్షల నగదు రికవరీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణంలో అంతర్ జిల్లా దొంగలు ప్రవేశించి ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేస్తున్నారని పక్కా సమాచారంతో భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ వద్ద భూపాలపల్లి పట్టణానికి చెందిన అంతర జిల్లా దొంగ దురిశెట్టి స్వామి నిరంజన్‌ను భద్రాచలం పోలీసులు సీసీ కెమరాల సహాయంతో చాకచక్యంగా పట్టుకొని తమదైన శైలిలో విచారించగా, పట్టణంలో చేసిన పలు దొంగతనాలను ఒప్పుకున్నాడు. గతంలో ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలలోని దొంగతనాల కేసులలో అరెస్టు కాబడి జైలు శిక్ష అనుభవించి ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యాడు. అయినను అతని ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదు. నాలుగు జిల్లాల పోలీసుల కళ్ళుగప్పి తప్పించుకు తిరుగుతున్న దొంగను చాకచక్యంగా అరెస్టు చేసిన భద్రాచలం పోలీసులను ఏఎస్పీ రోహిత్‌రాజ్ ఐపీఎస్ క్యాష్ రివార్డ్‌లతో అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజురెడ్డి, ఎస్ఐలు శ్రీకాంత్, మధు, ప్రసాద్ , సిబ్బంది పాల్గొన్నారు.



## బ్రతికుండగానే వృద్ధుని పింఛను నిలిపివేత

### పింఛను రాక అవస్థలు పడుతున్న వృద్ధుడు

సత్తుపల్లి,డిసెంబర్ 17, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి పింఛను పథకాన్ని ఓవృద్ధుడు బ్రతికి ఉండగానే చనిపోయినట్లుగా నమోదు చేయడం వల్ల ఆ వృద్ధుడికి వచ్చే పింఛను అర్ధంతరంగా నిలిచిపోయిన సంఘటన శనివారం వెలుగు చూసింది. సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామానికి చెందిన నక్కా సుందరం కు వృద్ధాప్య పింఛను తీసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో గత రెండేళ్ల నుంచి నక్కా సుందరం మృతి చెందాడని గ్రామ పంచాయతీ కార్యదర్శి రికార్డులో నమోదు చేయడంతో రెండేళ్ల నుంచి పింఛను నిలిపివేశారని కిష్టారం ఎంపీటీసీ పాలకుర్తి సునిత రాజు మండల పట్యనకు వచ్చిన జిల్లా కలెక్టర్ వీపి గౌతమ్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం మండల పరిషత్ అధికారి టి. కృష్ణకు బాదిత వృద్ధుడు తనకు జరిగిన అన్యాయం పై శనివారం వినతిపత్రం అందజేయడం జరిగింది. తనకు నిలిపివేసిన పింఛనును ఇచ్చే విధంగా చర్యలు తీసుకో బాధితుడు కోరాడు.

**ఎంపీవో వివరణ :** కిష్టారం గ్రామానికి చెందిన నక్కా సుందరానికి వస్తున్నటువంటి పింఛను నిలిపివేయడం పట్ల ప్రభాత వార్త ఎంపీవో టి. కృష్ణ దృష్టికి తీసుకెళ్లగా బాధితుడి వ ద్ద నుంచి అందిన పిర్యాదు మేరకు కిష్టారం గ్రామంలో విచారణ చేశామని సుదరం పేరు గల మరో వ్యక్తి చనిపోవడం వల్ల ఇతని సుందరం కాబట్టి రికార్డులో పొరాటుగా నమోదు కావడం వల్ల నిలిచిపోయిందని ఆయన అన్నారు. బాధితుడి యొక్క పేరును తిరిగి ఆన్‌లైన్‌లో గ్రీవెన్స్‌డే లో నమోదు చేయడం జరిగిందని, త్వరలోనే బాధిత సుందరంకు పింఛను మంజూరు చేయడం జరుగు తుందని ఈ సందర్భంగా వివరణ ఇ చ్చారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర



గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం



స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## అర్ధరాత్రి ప్రమాదానికి గురైన పోలీస్ పెట్రోలింగ్ వాహనం

పాల్వంచ క్రైం, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని భద్రాచలం- కొత్తగూడెం ప్రధాన రహదారిలో రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి రోడ్డు పక్కన ఆగి ఉన్న మహేంద్ర ఎక్స్‌యూవీ 500 వాహనాన్ని కొత్తగూడెం చాతకొండ 6 బెటాలియన్‌కి చెందిన బొలేరో వాహనం పాల్వంచ వస్తుండగా బోల్తా పడింది. పోలీస్ వాహనం వచ్చి మహేంద్ర వాహనాన్ని ఒక్కసారిగా ఢీ కొట్టడంతో పల్టీ కొట్టింది. దీంతో వాహనంలో ఉన్న ఇద్దరు పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. పోలీస్ వాహనం ఢీ కొట్టడంతో పల్టీ కొట్టిన వాహనంలో ఎవరూ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది.

## సివిల్ సప్లై గోడౌన్‌లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు వేతన ఒప్పందం అమలు చేయాలి

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై హమాలిలు చేస్తున్న న్యాయమైన సమ్మెకు మద్దతుగా శనివారం ఖమ్మం నగరంలోని ఖానాపుర్ హవేలీ సెంటర్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ప్రగతిశాల హామాలీ మిల్లు వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తెలంగాణ ప్రగతిశీల హామాలీ అండ్ మిల్లు వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ... 2022 ఆగస్టులో సివిల్ సప్లై హామాలి కార్మికుల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల మధ్య హమాలీ కూలి రేట్ల ఒప్పందం కుదిరింది. కానీ ఇంతవరకు అమలులోకి రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాలేదు. వెంటనే పెరిగిన వెతనాలు అమలు చేయాలని, హామాలీ కార్మికులకు ఈఎస్ఐ, పని సమయంలో ప్రమాదం జరిగితే కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలని పెరిగిన వేతనాలు 2022 జనవరి నుండి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వంను కోరుతున్నామని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా హామాలీలను సమీకరించి వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అనంతరం పోరాటాల నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వంనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం జిల్లా నాయకులు రాంబాబు, సైదులు, రాము, రామారావు, సుధా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.







## కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు...

**- ఎలాంటి చర్యలు తీసుకోని అధికారులు**

*కొత్తగూడెం, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:*

కబ్జాకు గురవుతున్న కోట్లు విలువ చేసే భూమిని కాపాడాలని, ఖాళీ స్థలం చుట్టూ గోడను ఏర్పాటు చేయాలని గతంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశించినా అధికారుల తీరు మారలేదు. ఖాళీ స్థలంలో మొక్కలు



గతంలో కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

నాటించాలని చెప్పినా కూడా ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే ఇది సింగరేణి సంస్థకు చెందిన స్థలం అని చెప్తున్నా రెవెన్యూ అధికారులు పూర్తి విచారణ జరిపి ప్రభుత్వ భూమిగా గుర్తించిన విషయం అందరికీ తెలిసిందే. సీఎంపీఎఫ్ కార్యాలయం వెనుక ఉన్న ఖాళీ స్థలం సింగరేణిదేనని భావించిన రెవెన్యూ అధికారులు ఈ భూమి స్వాధీనానికి వెనుకబడుగు వేస్తూ వచ్చారు. ఈ నేపద్యంలోనే కబ్జాకు గురైన రూ.2 కోట్ల భూ వివాదంపై సింగరేణి ఎస్టేట్ అధికారులు ఎట్టకేలకు స్పందించినా కానీ ఎలాంటి ప్రయోజనం లేదనే చెప్పాలి. ప్రస్తుతం సీఎంపీఎఫ్ కార్యాలయం వెనుక కబ్జాకు గురైన ఖాళీ స్థలం ప్రభుత్వం ఆధీనంలోనిదేనని సింగరేణి కార్యాలయాలు, క్వార్టర్లు, వాటి పరిసర ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న స్థలాలు సింగరేణి ఆధీనంలోనే ఉన్నాయని అధికారులు చెప్తున్నా కానీ ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోలేదు. జిల్లా కలెక్టర్ స్పందించి స్వయంగా ఆయనే ఆదేశాలు జారీ చేసినా కానీ రెవెన్యూ, సిబ్బంది అధికారులు కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

## అంగన్వాడీ టీచర్ రాధికకి సూపర్‌వైజర్‌గా పదోన్నతి

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*



.41వ డివిజన్‌లో చెరువుబజార్ అంగన్వాడీ స్కూల్ టీచర్ రాధికకి సూపర్‌వైజర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ శనివారం తన క్యాంప్ నందు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సీడీపీవో కవితని, సూపర్‌వైజర్ సునీతని అతిథులుగా ఆహ్వానించి అంగన్వాడీ టీచర్ రాధికకి కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ శాలువాతో సన్మానించి, చీర, పసుపు, కుంకుమతో సత్కరించారు. రాధిక టీచర్ డివిజన్‌లో 2006సంవత్సరం నుండి శనివారం వరకు చేసిన విధి నిర్వహణ కార్యక్రమాలను వివరించి రదిక టీచర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సీడీపీవో కవిత అంగన్వాడీ, టీచర్స్ అంగన్వాడీ సెంటర్స్ నిర్వహణతోపాటు డివిజన్స్‌లో పలు సామాజిక, స్వచ్ఛంద కార్యక్రమ సేవలు చేస్తున్నారని వారికి మంచి పేరు, ఇలాగే పదోన్నతులు పొంది సమాజంలో గౌరవ ప్రతిష్టలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో చెరువు బజార్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం క్రిష్ణకుమారి, అంగన్వాడీ టీచర్స్, స్వప్న, జ్యోతి, భాజ ఉస్మాన్ భేగం, అరుణ, ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నేడే టీయుడబ్లుజె జిల్లా మహాసభలు

## భారీగా తరలిరండి...

**జర్నలిస్టులకు జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు**

*ఖమ్మం, డిసెంబర్ 17, ప్రభాతవార్త :*

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజెఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లాల 3వ మహాసభలు ఆదివారం ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో జరగనుందని టీయుడబ్ల్యుజే (టీజెఎఫ్) జిల్లా అధనయక్షులు ఆకుతోట ఆదినారాయణ శనివారం పిలుపునిచ్చారు. స్దానిక ఆర్ అండ్ బి అతిథి గృమంలో జరిగిన జర్నలిస్టు ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిసాగర్, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిరధులు హాజరుకానున్నారని తెలిపారు. ఎంతో గొప్పగా జరగనున్న ఈ మహాసభలకు జర్నలిస్టులు పెద్దఎత్తున తరలిరావాలని ఆకుతోట ఆదినారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మెన్నబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, చిర్రా రవి, రామకృష్ణ, ఉపేందర్, సంతోష్, గుద్దేటి రమేష్‌బాబు, బాలబత్తుల రాఘవ, యలమందల జగదీషన, అమరవరపు కోటేశ్వరరావు, టీఎస్ చక్రవర్తి, పినెనల్లి శ్రీనివాస్, కొరకొప్పుల రాంబాబు, జానీపాషా, కవి, సంతోష్, అశోక్, ఉత్కంఠం శ్రీనివాస్, మెట్రో నాగేశ్వరరావు, గోపి, శ్రీధర్, మోహన్, వెంకట్‌రెడ్డి, కృష్ణ, రవి, జీవన్‌రెడ్డి, పానకాలరావు, వెంపటి నాయడు తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడపిల్లలకు చిరు కానుక ' కళ్యాణ లక్ష్మీ'

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడ పిల్లలకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ పథకం ద్వారా వివాహానికి ఆర్ధిక సహాయం అ ందించే విధంగా ముఖ్య మంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారుజెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముభాకర్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఏటూర్‌నాగారం మండలానికి చెందిన 17మంది లబ్ధిదారులకు రూ. 17 లక్షల 272 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు పెళ్లిళ్ల భారంతగ్గి ందన్నారు. ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఆర్ధిక చేయూతగా సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశొ ఎట్టారని కొనియాడారు. రాష్ట వ్యాప్తంగా వేల కోట్లనిదులను సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం వెచ్చిస్తుందన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన సుడా చైర్మన్ విజయ్‌కుమార్

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :*

ఖమ్మం నగరంలోని మమత రోడ్ ఆర్ఆర్ రిసార్ట్స్ నందు వేముల వెంకట సతీష్ సునీతలకు కుమారెనత వివాహానికి ఖమ్మం రూరల్ మండలంలోని వెంకటగిరి క్రాస్ రోడ్ శ్రీ హర్ష కన్వెన్షన్ హాల్ నందు మాదూరి వీరప్రసాదరావు, విజయలోశ్మల కుమార్తె వివాహానికి, బైపాస్ రోడ్ టీసీవి రెడ్డి, కళ్యాణ మండపం నందు మామిళ్ళ యాకారెడ్డి అరుణల కుమార్తె వివాహానికి హాజరై నవ దంపతులను టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మంత్రి పీఏ చిరుమామిళ్ళ



రవికిరణ్‌లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడపు లక్ష్మీమనోహర్, మాడురి ప్రసాద్, సుడా డైరెక్టర్ సంజీవ్‌రెడ్డి, నాయకులు రవికాంత్, నాగేశ్వరరావు, జాని తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి దినోత్సవం సందర్భంగా మహిళలకు పోటీలు



మణుగూరు, ప్రభాతవార్త,

మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏరియా అధికారులు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మహిళలు, బాలికలకు క్రీడా పోటీలు, హరిత గృహం, మహిళలకు దీపాలంకరణ వంటి పలు రకాల పోటీలు నిర్వహించనున్నట్లు ఏరియా డీజీఎం (పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఈ నెల 19న పీవీ కాలనీలో హరిత గృహం ఎంపిక కోసం ప్రత్యేక కమిటీ సభ్యులు పర్యటించనున్నారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు పర్యావరణ అధికారి శ్రీనివాసరావుకు 8332974977 కు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ నెల 20న భద్రాద్రి స్టేడియంలో మహిళలకు, బాలబాలికలకు క్రీడా పోటీలు నిర్వహిం చడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 21న పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు మహిళలకు దీపాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆయా పోటీల్లో సింగరేణి కుటుంబాల మహిళలు, స్థానిక మహిళలు, బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.




## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్17:

పోడు వ్యవసాయం చేసుకునేవారందరికి పోడు పట్టాలు ఇవ్వాలని, లేని పక్షంలో ప్రభుత్వం మీద అనేక పోరాటాలు చేసి హక్కులు సాధిస్తామని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు అన్నారు. ఆయన శనివారం మండలం రేగులగండి గ్రామంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 29 నుంచి 31 వరకు ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు చేసే వారికి రోజుకు రూ.600 ఇవ్వాలని, 200 రోజులు పని కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఉప్పుతల నర్సింహారావు, గుండి రమేష్, బీమయ్య, దేవయ్య, మల్లేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఏడూళ్ల బయ్యారం నుంచి అమలాపురం బస్సు సర్వీసు నడపాలి



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్17:

మణుగూరు నుంచి అమలాపురం బస్సు సర్వీసు ఏడూళ్లా బయ్యారం గ్రామం నుంచి నడిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అడపా వెంకటేశ్వర్లు అధ్వర్యంలో శనివారం ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామిని కలిసి వినతి పత్రం అందజేశారు. కరకగూడెం, పినపాక మండలాల ప్రజలు ప్రతి రోజు రాజమండ్రి, రావులపాలెం, అమలాపురం ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తు న్నారని, మణుగూరుకు వచ్చి ఉదయాన్నే బస్సు ఎక్కాలన్న, రాత్రి 3 గంటలకు బస్సు దిగి వెళ్లాలన్న ఇబ్బంది పడుతున్నారని, మణుగూరు నుంచి అమలాపురం ఉదయం 6ః15 నిమిషాలకు వెళ్లే బస్సు సర్వీసు ఏడూళ్ల బయ్యారం నుంచి అమలాపురం సర్వీసు ప్రారంభించాలని కోరారు.

## అయోధ్య సతీమణిని పరామర్శించిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్17:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం హైదరాబాద్‌లోని హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి సతీమణిని పరామర్శించారు. ఆమెకు అందుతున్న వైద్య సేవల గురించి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు వేతన జీవో విడుదల చేయాలి

కరకగూడెం,ప్రభాతవార్త:



మధ్యాహ్న భోజన కార్మికులకు తక్షణమే 3 వేల రూపాయలు వేతన జీవో విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దెల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరకగూడెం మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్న భోజన కార్మికులతో విస్తృతస్తాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఫిబ్రవరిలో సార్వత్రిక ఎన్నికల సమ్మె చేస్తున్న నేపథ్యంలో మధ్యాహ్న భోజన కార్మికులకు 3వేల రూపాయలు జీతం ఇస్తామని ప్రకటన చేశారు. అది ఇంత వరకు కార్యరూపం దాల్చలేదని వారన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తక్షణమే ప్రకటణ చేయాలని లేని ఎడల కార్మికులందరిని ఏకం చేసి అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని కోడిగుడ్లను ప్రభుత్వమే టెండర్ విదానం ద్వారా సరఫరా చేయాలని, యూనిఫామ్, వంట పాత్రలు ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియూ మండల నాయకులు కొమరం కాంతారావు, గోడ్డలి భద్ర, కాలం వెంకటనర్సమ్మ, తాటి లక్ష్మీ, గొంది ఈశ్వరి, బొండ్ల రమాదేవి పాల్గొన్నారు..

## బొలిశెట్టిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



పినపాక ప్రభాతవార్త:

బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, గోపాలరావుపేట గ్రామానికి చెందిన బొలిశెట్టి నరసింహారావు ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది అనంతరం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, ముక్కు వెంకట నరసారెడ్డి, మండల బీసీ నాయకులు ఎగ్గడి శ్రీరామ్ శనివారం బొలిశెట్టి నరసింహరావును ఆయన నివాసంలో కలిసి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

## బొలిశెట్టిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



పినపాక ప్రభాతవార్త:

మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొలిశెట్టి నరసింహారావుని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం కలిసి పరామర్శించారు. నియోజకవర్గ పార్టీ మహిళా నాయకురాలు, భట్టుపల్లి సర్పంచ్ పొలెబోయిన శ్రీవాణి మరికొంతమంది కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి బొలిశెట్టిని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, గట్ట శ్రీనివాస్‌రెడ్డి, గంగిరెడ్డి సంజీవరెడ్డి, సాంబ, వాగబొయిన చందర్‌రావు, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ ప్రారంభం

హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 17:

హసన్‌పర్తి మండలంలోని వంగపహడ్ గ్రామ నందు నిరుపేద మహిళలకు మగ్గం వర్క్ ట్రైనింగ్ 45 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఎఫ్.ఎం.ఎం సాంఘిక సేవా సమితి హసనపర్తి మండలం కో ఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ అంగన్వాడి టీచర్ జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ క్రైమ్ ఏసిపి పి.డేవిడ్ రాజు ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రైమ్ ఏసిపి మాట్లాడుతూ మహిళలందరూ శిక్షణ నేర్చుకొని స్వయం ఉపాధి పొంది మహిళా సాధికారతను సాధించాలని ఎవరి కాళ్ళ మీద వారు నిలబడాలని అన్నారు. ఏ అడ్డంకులు లేకుండా సమ సమాజం కోసం పాటుపడాలని స్త్రి శక్తిని బలోపేతం చేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని వంగపాడు గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని సంపూర్ణ మగ్గం వర్క్ శిక్షణ పూర్తి చేయాలని స్త్రిలకు మహిళలకు సూచించారు. సాంఘీక సేవా సమితికి అన్ని వేళల సహాయ సహకారాలు అందించుటకు ముందుటారని వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎం,ఎం సాంఘిక సేవా సమితి డైరెక్టర్ రెజీనా చిన్నప్ప, జిల్లా ప్రజెక్టు కో ఆర్డినేటర్ఎర్ర శ్రీకాంత్, ఫైనాషియల్ మేనేజర్ అజయ్ కుమార్, కమ్యూనిటిలీడర్ ముస్కు దేవేందర్, శిక్షణ తరగతులు ట్రైనర్ ఝాన్సిరాణి, రాజ్యలక్ష్మి గ్రామ స్త్రీలు మహిళలు తదితరులు పాలోన్నారు.

## నియోజకవర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్‌గా కాటబోయిన



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్17:

పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా కాటబోయిన నాగేశ్వరరావును నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ స్థాయి పదవీని ఇచ్చినందుకు డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ బాధ్యత అప్పగించినందుకు సంతోషంగా ఉందని, పార్టీ బలోపేతానికి, పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిషలు శ్రమిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్17:



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు డాక్టర్ల ఆదిపత్య పోరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం సరైన పద్దతి కాదని, గర్భంలోనే శిశువు మృతికి కారణమైన డాక్టర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఓ మహిళ ప్రసవం కోసం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తే ఇద్దరు డాక్టర్ల ఆదిపత్య పోరుతోనే జన్మను ఇవ్వకుండా కడుపులోనే శిశువు మృతి చెందిందని, ఇందుకు కారకులైన వారిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో బాధిత మహిళ పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని అన్నారు.

# బహిరంగ మలమూత్ర విసర్జనపై నిర్మూలనపై ర్యాలీ

## -అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పురపాలకాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు పురప్రజలందరూ సహకరించాలని ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియహరిసింగ్‌నాయక్ అన్నారు. శనివారం ఇల్లెందు పురపాలకం ఆధ్వర్యంలో పురపాలక శానిటేషన్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల, పాఠశాలల విద్యార్థులతో పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నుంచి జగదాంబ సెంటర్ వరకు స్వచ్ఛ సర్వేక్షణ్ టాయిలెట్స్ 2.0పై అవగాహణ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నూతనంగా, ఆధునికీకరించిన టాయిలెట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ



ఇల్లెందు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్స్‌ను అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బాగంగా ప్రజలందరూ బహిరంగ మలమూత్ర విసర్తన నిర్మూలనకు సహకరించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉండేలా సహకరించాలని సూచించారు. ఇల్లెందు పట్టణం ఇప్పటికే చెత్తరహిత, ప్లాస్టిక్ రహిత పురపాలకంగా మారుతన్న తరుణంలో పబ్లిక్ టాయిలెట్స్ సైతం అందుబాటులోకి రావడం వల్ల బహిరంగ



మలమూత్ర విసర్జన నిర్మూలనకై కృషి చేయాలన్నారు. కేవలం ఇల్లెందు ప్రాంత ప్రజలతోపాటు చుట్టుపక్కన గ్రామాల నుంచి ఇల్లెందుకు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సులబ్‌కాంప్లెక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావళి, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జేసికి వినతి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం రైతు పండిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తానని ప్రకటించినప్పటికీ ఎక్కడేలేని విధంగా ఇల్లెందు ప్రాంతంలో రైతులు పండించిన లావురకం ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. శనివారం ఈ మేరకు ఆయన జిల్లా జేసీని కలసి రైతులు పండించిన లావురకం ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసి సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లెందు మండలంలో ఉన్న రైతులు పండించిన లావు రకం ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిబంధనలు విధించారని రాష్ట్రంలో ఎక్కడా లేని నిబంధనలు ఇల్లెందులో ఎలా వర్తిస్తాయన్నారు. మండలంలోని ఓ వ్యాపారి తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ లావురకం ధాన్యాన్ని



కొనుగోలు చేయకుండా నిలుపుదల చేశారన్నారు. దీనిపై స్థానిక అధికారులు స్పందించకపోవడం వల్లే జిల్లా జేసీకి విన్నవించామని దీనిపై ఆయన స్పందిస్తూ రెండు మూడు రోజుల్లో లావురకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాటోతు కృష్ణ, బానోతు ధర్మ తదితరులు పాల్గొన్నారు.

### కోట మైసమ్మ ఆలయ పునర్ నిర్మాణానికి

# విరాళాలు అందజేసి సహకరించండి

కామేపల్లి, ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్తలింగాల కోటమైసమ్మ ఆలయం పునర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నందున దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించి సహకరించాలని ఆలయ కమిటీ ఛైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్యలు



శనివారం కోరారు. పురాతన దేవాలయం శిధిలావస్థకు చేరడంతో దేవాలయ పునర్ నిర్మాణ పనులను చేపట్టి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ అనుమతితో నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. దాతలు ధన, వస్తు, కనక రూపంలో కూడా ఇవ్వవచ్చున్నారు. విరాళాలను దేవస్దాన బుకింగ్ కౌంటర్‌లో దేవాదాయ సిబ్బందికి ఇచ్చి విధిగా రశీదును వారి నుండి పొందాలని కోరారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన రంజిత్



ధర్మసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 17:

ముఖ్యమంత్రి కేసిఆర్ ను బిఆర్ఎస్ జాతీయ పార్టీ సోషల్ మీడియా ధర్మసాగర్ మండల ఇంచార్జి గుర్రాల రంజిత్ ఢిల్లీ లోని తెలంగాణ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి కేసిఆర్ కి గుర్రాల రంజిత్ శుభాకాంక్షలు తెలిమజేశారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి కేసిఆర్ కలవడానికి అవకాశం కల్పించిన తన రాజకియ గురువు అయినా ఎమ్మెల్సీ రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పార్థీవ దేహాలకు నివాళ్లులు అర్పించిన కొండేటి



హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 17:

మండలంలోని నటరాజ్ కిరాణం గంగారపు సత్యదేవ్ నాగారం మాజీ సర్పంచ్ బండారి పద్మ యొక్క తండ్రి తోట కొమురయ్య శివైక్యం చెందగా పార్థీవదేహనికి బిజెపి మాజీ ఎమ్మేలే కొండేటి శ్రీధర్ పూల మలాలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకి మనోధైర్యం అందించి సంతాపం శ్రద్దాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాల్లపల్లి కుమారస్వామి, సీనియర్ నాయకులు మారేపల్లి రామచంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షులు మేకల హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.




## భూగర్భగని ప్రాంతాన్ని తనిఖీ చేసి ఓఎస్‌డి



ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని 21 ఇంక్లైన్ భూగర్భగని ప్రాంతాన్ని కొత్తగూడెం రీజియన్ కార్యాలయం కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ ఓఎస్‌డి సుబ్రహ్మణ్యం శనివారం తనిఖీ చేశారు. తన తనిఖీల్లో భాగంగా 21 ఇంక్లైన్ భూగర్భ గని యొక్క అన్ని ప్రవేశ మార్గాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్డాఉతూ గని మూతకు సంబంధించిన అన్ని రిపోర్టులను వెంటనే పంపించాలని తెలిపారు. ఆయన వెంట ఏజెంట్ బొల్లం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ ధనుంజయ్‌రెడ్డి, ఇంజనీర్ వీరనాయక్‌లు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలు నివారించాలి

గుండాల, డిసెంబరు 17 ప్రభాతవార్త :

ఈ మధ్య కాలంలో తరుచూ త్రీఫేస్ కరెంటు కోతలు విధించడంవల్ల రైతులు ఇబ్బందులకు గురౌతున్నారని తక్షణమే విద్యుత్ కోతలను నివారించాలని అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గుండాల సర్పంచ్ కోరం సీతారాములు మాట్లాడుతూ తరుచూ సమయపాలన లేకుండా విద్యుత్ అంతరాయం ఉండటంతో రైతులు వేసే పంటలకు నీరు అందక ఇబ్బందులకు గురౌతున్నారని తక్షణమే విద్యుత్‌శాఖ అధికార్లు కోతలు లేకుండా త్రీఫేస్ కరెంటును అందజేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఏవైనా మరమ్మత్తులు ఉంటే నిర్ణీత సమయం ప్రకటించి రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని ఇల్లెందు ఏటీడీవో రూపాదేవి అన్నారు. శనివారం పట్టణంలోని పాత ఎస్టీబాలికల వసతి గృహాన్ని ఆమె శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు వండుతున్న వంటలను, వంటశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు భోజన విషయంలో ఎటువంటి లోటుపాట్లు రాకుండా వార్డెన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వసతి గృహంలో చదువుకునే విద్యార్థులకు సంబందించి పదిలో 100శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు పాఠాలను భోదించాలని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలిగిన వార్డున్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తోలెం అనసూర్య, వార్డెన్ రామకోటేశ్వరి, ఉపాధ్యాయులు మాలోత్ ప్రతాప్‌సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నారంవారిగూడెంలో విద్యార్థులచే బాలసభ





**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నారంవారిగూడెం ప్రభుత్వ పాఠశాలలో యూనిసెఫ్ మూడో బాలసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి, ఎదురైన సమస్యలు ఎదుర్కోవడం, పర్యావరణ అవగాహన, ఆరోగ్య అవగాహన చర్చించడం, కథలు, మూఢనమ్మకాలపై నాటికలు, ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. అంతే కాకుండా మానసిక వికాసం, భాషాభివృద్ధి, స్టేజ్ ఫియర్, ఆత్మన్యూనత, పిరికితనం, బలహీనతలు పోయేందుకు చేయాల్సిన కార్యక్రమాల ద్వారా విద్యార్థులను మోటివేట్ చేశారు. విద్యార్థులు శ్రీకాంత్ అల్లూరి ఏకపాత్రాభినయంతో ఆకట్టుకోగా, ఎస్ దివ్య సర్పంచ్‌గా, పల్లవి కార్యదర్శిగా వ్యవహరించారు. గుడ్‌టచ్ బ్యాడ్ టచ్‌పై యువరంజని ప్రసంగించగా, పర్యావరణ ప్రాముఖ్యతపై దివ్య, ఏకాగ్రతపై కావ్యశ్రీ ప్రసంగించడం జరిగింది. విద్యార్థులు ప్రదర్శించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను ఆలోచింపచేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ నాగేశ్వరావు, పంచాయతీ కార్యదర్శి బిట్టా వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు అప్పారావు, శ్రీనివాస్‌రెడ్డి, హరనాద్‌బాబు, రామారావు, రమేష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'దివీస్' ఉచిత మెగా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

జుగ్రామీణ ప్రాంత ప్రజలకు దివీస్ యాజమాన్యం తోడ్పాటుతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచు కాయితి రమేష్‌గౌడ్ అన్నారు. శనివారం పెద్దకొండూరు గ్రామంలో దివీస్ యాజమాన్యం, తంగడపల్లి పిహెచ్‌సి సమన్వ యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. గ్రామాభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాడు అభినందనీయ మన్నారు. గ్రామ ప్రజల పక్షాన యాజమాన్యంకు కృతజ ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో డా॥ సుమన్ కల్యాణ్, జయంత్ కుమార్‌ల ఆద్వర్యంలో వైద్య బృందం వైద్య పరీక్షలు చేసి ఉచితంగా సమకూర్చిన మందులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, హెచ్ఇఓ సత్యనారాయణ, సిబ్బంది, తదితరులున్నారు.

## టిడిపికి పూర్వ వైభవం ఖాయం



**కోదాడ రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

ఈ నెల 21న ఖమ్మంలో నిర్వహించే టిడిపి భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని టిటిడిపి రాష్ట్ర కార్యదర్శి నంబూరి సూర్యం పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో గల ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఖమ్మంలో జరగబోవు బహిరంగ సభను విజయవంతం చేయుటకై ప్రచార రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఖమ్మంలో జరగబోవు సభతో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. టిడిపి కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు, గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామినేని నరేష్, కృష్ణ, శ్రీనివాసరావు, రేవంత్‌రెడ్డి, మైకు నాగులు, హబీబ్, జనార్ధన్‌రెడ్డి, రమేష్, బాబా, దుర్గారావు, కోదాటి లక్ష్మయ్య, చల్లా కొండలు, బాబు, బ వెంకటేశ్వర్లు, రవీంద్ర, కోటి వీరయ్య, సూరిబాబు, పెదనాటి నరసింహరావు, బ అశోక్, పి. నారాయణ, కోటేశ్వరరావు

## పేటలో వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలను శనివారం పేటలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్‌టిపి జిల్లా నాయకులు సోయం వీరభద్రం ఆధ్వర యంలో ముందుగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక అమ్మసేవా సదనం వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు ఒకరోజు భోజనం పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎలికే నర్సింహారావు, వాడె వీరభద్రం, ఏసుపాదం, ఆశ్రమ నిర్వాహకురాలు అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో మెకానిక్ షెడ్ దగ్ధం

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మెకానిక్ షెడ్ దగ్ధమైన సంఘటన శనివారం అశ్వారావుపేటలో చోటు చేసుకుంది. పట్టణంలోని శివ అనే వ్యక్తికి చెందిన మోటర మెకానిక్ ఫౌండ్రీ షెడ్‌లో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి దుకాణంలో గల సామగ్రి కాలిపోయాయి. ఈ ప్రమాదంతోరూ.3లక్షలు నష్టపోయినట్లు తెలుస్తోంది.

## యువకుడు ఆత్మహత్యాయత్నం

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

కలుపుమందు సేవించి యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. మల్లాయిగూడెం గ్రామానికి చెందిన సారిని వెంకటేష్ ఆత్మహత్యాయత్నంకు పాల్పడగా గమనించిన స్థానికులు హుటాహుటీన స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు



తరలించారు. కాగా ఇక్కడ వైద్యులు ప్రధమ చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉందని కొత్తగూడెం హాస్పిటల్‌కు రిఫర్ చేయగా చిట్టి తల్లి అంబులెన్స్ ద్వారా కొత్తగూడెం అతన్ని చికిత్స నిమిత్తం తరలించారు.




## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**అన్నపురెడ్డిపల్లి, డిశంబరు 17, ప్రభాతవార్త**

వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కాంగ్రేస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వనమా గా ంధీపిలుపు నిచ్చారు. నూతన మండలాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శనివారం మండల కేంద్రంలోనితన నివాసంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగాకాంగ్రేస్ పార్టీని నమ్ముకుని పార్టీ పటిష్ఠత కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని, అందుకేపార్టీ క్యాడర్ తనను గుర్తించి మండలాధ్యక్షునిగా నియమించిందని, తనకు బాధ్యతలు అప్పగించిన భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్యకు, జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు భట్టి విక్రమార్కకు, రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డికిప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రేస్ పార్టీ మండలాధ్యక్షునిగా ఎన్నికైన వనమా గాంధీని స్థానిక వాసవీక్లబ్‌సభ్యులు, వాసవీ మహిళలు శాలువాతో సన్మానించి అభినందరనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట కాంగ్రేస్ అధ్యక్షులు సత్యప్రసాద్, స్థానిక నాయకులు ప్రసాద్, పుల్లయ్య, గోళ్ళ ముత్తయ్య, జమలయ్య తదితులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి మెచ్చా నివాళి



**అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఇటీవల ఏర్పాటు చేశారు.కాగా శనివారం మండల పర్యటనలో ఉన్న మెచ్చా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ తమవంతు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మందపాటి రాజమోహన్‌రెడ్డి, వెంకన్న, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 17ప్రభాతవార్త:**

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి(పిఎస్ఆర్‌ట్రస్ట్) ఆధ్వర్యంలో మండల పరిధిలోని రేగడ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసీ గిరిజనులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. పొంగులేటి అభిమాని జక్కుల రాంబాబు ఆధ్వర్యంలో ఆదివాసీలకు వీటిని పంపిణీ చేయడం జరిగింది.

# ఆదివాసీ కుటుంబాలకు రగ్గులు పంపిణీ



***కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 17***

సింగరేణి మండలం గుట్టకిందగుంపు పంచాయతీ ,పోలంపల్లి పంచాయతీలోని మోకాళ్లగుంపు, నాగయ్యగుంపులలో ఆదివాసీ గిరిజనులకు శనివారం కారేపల్లి ఎస్ఐ పి రామరావు రాబిన్ హుడ్ ఆర్మీ హైదరాబాద్ స్వచ్ఛంధ సంస్త సహకారంతో వృధ్దులు, వితంతువులకు రగ్గులు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని తమ వంతు సహకారంగా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు స్వచ ్ఛంధ సంస్తల ఆధ్వర్యంలో ఆదివాసీలకు అందజేసినట్లు చెప్పారు. ప్రజల కష్టసుఖాల్లో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.నేడు యువతకు ఉపాధి అవకాశాలుకల్పించే కార్యక్రమంలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా సంపూర్ణ ఆరోగ య్వంతంగా ఉండేందుకు యువత జాగ్రత్త వహించాలన్నారు. గుట్టకిందగుంపు సర్పంచ్ ఎట్టి రజనిరామరావు, పోలంపల్లి సర్పంచ్ గుగలోతు సక్రునాయక్, మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, ఆదివాసీ నాయకులు పూనెం శివరాం, ఎట్టి సత్యనారాయణ, చీమల కృష్ణ, ముని రాం, కుర్సా శంకర్, కల్తీ రామకోటయ ్య, జోగయ్య, ఈసాల రమేష్, సంపత్ సురేష్, సుజాత, వెంకటలక్ష్మీ, నాగలక్ష్మీ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ అభివృద్ధికి ఆర్థిక సాయం



***కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 17***

కారేపల్లిలో గల ఆదర్శ పాఠశాలలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి కోసం మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న రూ. 5వేల నగదును శనివారం ప్రిన్సిపాల్ అక్తర్‌కు అందజేసారు. పాఠశాలకు సంబందించి మౌలిక సదుపాయాలతోపాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్‌తో సంప్రదించి నిధులు సమకూరేలా తన వంతు సహకారం అందిస్తానని ప్రిన్సిపాల్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బీమా అవశ్యకతపై ప్రచార జాత

***కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 17***

ప్రభుత్వ రంగ సంస్త ఎల్ఐసి ఆధ్వర్యంలో శనివారం సింగరేణి మండలంలో ప్రచార జాతను నిర్వహించారు ఈ జాతాను ఎల్ఐసి కొత్తగూడెం సీనియర్ బ్రాంచిమేనేజర్ కె కామేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి జీవిత బీమా సంస్త తమ వంతు సహకారాన్ని అందజేస్తుందని మండలంలో బీమా గ్రామాలను గుర్తించి పలు పథకాలకు సంబందించి ఆర్థిక సాయాన్ని అందజేయడం జరిగిందన్నారు కుటుంబంపై బాద్యత గల ప్రతి వ్యక్తి బీమా కలిగి ఉండాలన్నారు. ఎల్ఐసి ప్రజల అవసరాల కోసం వివిధ పాలసీలను ప్రవేశపెట్టిందన్నారు పాలసీదారులు తమ పాలసీలు మెచ్యూరిటి అయితే తమ కార్యాలయాన్ని సంప్రదించి మెచ్యూరిటీ పైకాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఓ విజయానంద్, డిఓ మారుతీరాజ్, సీనియర్ ఏజెంట్ ఇందుర్తి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మ దహనం



***వైరా,డిశెంబర్17,ప్రభాతవార్త:***

భారత ప్రధాని నరేంద్ర మోదీపై పాకిస్తాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జారీ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలకు నిరసనగా బిజెవైఎం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో పాకిస్థాన్‌కి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేసి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ప్రధానిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేయడానికి విమర్శించారు. భారతదేశ ప్రజలకు సేవలందిస్తున్న ప్రధాని మోడీని ఉగ్రవాదిగా సంభోధించడం హేయమైన చర్యగా భావిస్తున్నామని, నిరసనగా పాకిస్థాన్ జెండాను మంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, వైరా పట్టణ అధ్యక్షులు ఆలే భద్రయ్య, రూరల్ మండల అధ్యక్షులు కోసూరు గోపాలకృష్ణ, జనరల్ సెక్రటరీ మనుబోలు వెంకటకృష్ణ, పాపగంటి నరేష్, దోసపాటి కళ్యాణ్, యువమోర్చా అధ్యక్షులు సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైరా బస్టాండ్‌లో అన్నదాన కార్యక్రమం




***వైరా,డిశెంబర్17,ప్రభాతవార్త:***

వైరా లయన్స్‌క్లబ్ ట్రెజరర్ లయన్ మిట్టపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మాతృమూరినత అ మిట్టపల్లి ధనలక్ష్మి ప్రధమ వర్ధంతి పురస్కరించుకొని వైరా బస్టాండ్‌లో అన్నదానం నిర్వహించారు. ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రారంభించి మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్న దానం మిన్న అని అన్నారు. కొన్ని దేశాల్లో ఆహారం అందక ఎంతోమంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని, అటువంటి వారికి లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా హంగర్ రిలీఫ్ అని ప్రోగ్రాం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. రోజుకి కోటి రూపాయలతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మీల్స్ అండ్ వీల్స్ అనే కార్యక్రమం చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జిఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, లయన్స్‌క్లబ్ జిల్లా ప్రతినిధులు మాదినేని సునీత, నూకల శ్రీనివాసరావు, కొణతాలపల్లి సుబ్బారావు, మచ్చా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మదన్‌లాల్

***వైరా,డిశెంబర్17,ప్రభాతవార్త:***



వైరా మున్సిపాలిటీ పరిధిలో అయ్యప్ప స్వామి గుడి సమీపంలో జరిగిన కొత్తపల్లి వారి వివాహ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మదన్‌లాల్ నవీన్, శ్రీకళ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, విలాసాగరం నరేష్, విలాసాగరం మౌనిక, గుజ్జర్లపూడి దేవరాజు, కిరణ్, బోస్, సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్.షర్మిల జన్మదిన వేడుకలు

***వైరా,డిశెంబర్17,ప్రభాతవార్త:***

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్.షర్మిల పుట్టినరోజు వేడుకలు మండల అధ్యక్షులు పివిఎం.ప్రసాద్, పట్టణ అధ్యక్షులు రేమల్లె రాము ఆధ్వరనయంలో శనివారం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి షర్మిలకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాజన్న రాజ్యం ప్రతి పేదోడి బ్రతుకులో చిరునవ్వు రావాలి అంటే షర్మిల అధికారంలోకి రావాలని అన్నారు. షర్మిలను పాదయాత్రలో కలిసిన ఒక వికలాంగుడు ట్రైసైకిల్ అడుగగా షర్మిల ఆ మాటను నెరవేర్చింది. పాఈర్ట జిల్లా అధ్యక్షులు లక్కినేని సుధీర్‌బాబు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కోకన్వీనర్ నంబూరి ఓంకార్ కార్తీక్, వైరా మండల అధ్యక్షులు పివిఎం ప్రసాద్, పట్టణ అధ్యక్షులు రేమల్లె రాము చేతుల మీదుగా నర్సింహారావుకు ట్రైసైకిల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ అప్పారావు, యూసఫ్‌ఖాన్, శాండీ సతీష్, జాన్‌సాయి, అభి పాల్గొన్నారు.




## గిరిజన యూనివర్శిటిని ఏర్పాటుచేయాలి

### -30న ఛలో హైదరాబాద్‌కు భారీగా తరలిరావాలి



***కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 17***

గిరిజన విద్యార్దుల కోసం ప్రత్యేకంగా గిరిజన యూనివర్శిటిని ఏర్పాటుచేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ మండల అద్యక్షులు గుగులోతు రమేష్ అన్నారు. కారేపల్లిలో శనివారం ఛలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న హైదరాబాద్‌లో జరిగే బహిరంగసభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సేవాలాల్ పుట్టిన రోజు ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవుదినం ప్రకటించటంతోపాటు నూతనంగా సెక్రటేరియట్‌లో సేవాలాల్ మహరాజ్ మేరా మాయాడి జ్ఞానమందిరం నిర్మించాలన్నారు తండాలను ప్రత్యేక రెవిన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి ఒక్కో పంచాయతీకి రూ. 5కోట్లు కేటాయించాలన్నారు. గిరిజన బంధును ప్రకటించడంతోపాటు పేద కుటుంబాలకు 3 ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. గిరిజనుల పలు సమస్యల సాధనకు ఎల్‌హెచ్‌పిఎస్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సభలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నేతలు మూడు రమేష్, గుగులోతు ప్రసాద్ బానోతు అశోక్, తిరుపతి, అరవింద్, నవీన్ పాల్గొన్నారు.

## పోలంపల్లిలో అయ్యప్పల ఇరుముడి



***కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 17***

సింగరేణి మండలం పోలంపల్లిలో దీక్ష తీసుకున్న 30మందికిపైగా అయ్యప్ప మాలాధారులు శనివారం ఆంజనేయస్వామి వారి గుడిలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప పీఠం వద్ద మాలాధారులను గురుస్వాములు ఇరుముడి కట్టుకునే కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అయ్యప్పల శరణుఘోషతో మారెమోగింది. బారీ సంఖ్యలో భక్తులు గుడివద్దకు వచ్చి మాలాదారులతో ఆశీర్వచనం పొందారు ఈ కార ్యక్రమంలో మాజీ సర్పంచ్ దారావత్ బద్రునాయక్,బిఆర్ఎస్ యువ నేత ధోని, బానోతు తులసీరాం, గుగులోతు జగ్యా, రమేష్, లాకావత్ రమేష్, బానోతు బాటియా పాల్గొన్నారు. నిర్వహణ కమిటి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నేతలు



***కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 17***

పేరుపల్లిలో శనివారం ఆలెం ప్రశాంత్ జయలక్ష్మీ దంపతుల వివాహ వేడుకల్లో మండల బిఆర్ఎస్ నేతలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి మండలం వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, పేరుపల్లి సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ బుడిగె ప్రభాకర్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 17*

ఈనెల 21న ఖమ్మంలో జరిగే తెదేపా బహిరంగసబకు ఆ పార్గీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హాజరవుతున్నారని, బహిరంగ సభకు ప్రజలు అదిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అద్యక్షులు సత్తుపలి నియోజకవర్గ అబ్జర్వర్ పి అశోక్ పిలుపునిచ్చారు. శనివారం మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన తల్లాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపధ్యంలో తెలంగాణాలో తెదెపాకు పూర్వవైభవం వస్తుందన్నారు. సుమారు లక్షమందితో మహా బహిరంగసభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ అద్యక్షులను కలసి సభ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలను



వివరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు దామోదర్‌రావు, ప్రధాన కార్యదర్శి రాఘవులు, నరసింగరావు, సురేష్‌బాబు, స్థానిక నాయకులు సరికొండ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎంఎల్‌ఏ సండ్ర

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 17*

మండల పరిధిలోని అన్నారుగూడెంలో శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య శనివారం కళ్యాణలక్ష్మీ, సిఎంఆర్‌ఎఫ్, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసారు. ఎంపిపి దొడ్డా శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం రైతువేదిక వద్ద జరిగింది. గ్రామంలోని గొడ్ల కృష్ణయ్య కుమార్తెకు కళ్యాణలక్ష్మీ చెక్కుతోపాటు చీరను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, సొసైటీ చైర్మన్ వీరమోహనరెడ్డి, ఐలూరి ప్రదీప్‌రెడ్డి, ఐలూరి లక్ష్మీ, వెంకట్‌లాల్, దొడ్డ చిన్న శ్రీనివాసరావు, నాయకులు మారెళ్ల దేవేందర్, తెరాస గ్రామ



అధ్యక్షులు కోవెల కృష్ణయ్య, ఉపాధ్యక్షులు గొడ్ల ప్రభాకర్, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు దుగ్గినేని సత్యనారాయణ, తుమ్మలపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో పనిచేస్తున్నా:కడియం

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు17 ప్రభాతవార్త :*

నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో పనిచేస్తున్నానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని నమిలిగొండ గ్రామ శివారు కడియం ఫౌండేషన్ సౌజన్యంతో కడియం యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్‌జిల్లా మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన సందర్శించారు. క్రీడలు మూడవరోజుకు చేరిన సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎమ్మెల్సీగా తాను 10గిరిజన తండాల గ్రామ పంచాయతీలకు సొంత భవనాల నిర్మాణాలకు గాను రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ.25లోలు మంజూరు అవుతాయని, జనగామ, హన్మకొండ, జిల్లాల కలెక్టర్లు టెండర్ ప్రక్రియ పూర్తిచేసి జీపీ భవనాల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ఈ సమావేశంలో



రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పోగుల సారంగపాని, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, జిల్లా నాయకులు కోతిరాములు, గాదెపాక సుధాకర్‌బాబు, రాజేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు17 ప్రభాతవార్త*

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని నిర్మలమాత క్యాథలిక్ చర్చ్ ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద క్రైస్తవులకు ఇచ్చ ప్రేమవిందు అలాగే బట్టలు పంపిణీ కార్యక్రమం శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేట్ కట్‌చేసి బట్టలు పంపిణీ చేశారు. అనంతరం ఫాదర్ తాటికొండ జోసెఫ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. క్రిస్మస్ అంటే ఇవ్వడం ఒక దగ్గర కలుసుకోవడం, దేవుని జన్మదిన వేడుకలుజరుపుకోవడం అని అన్నారు. అందులో భాగంగానే సీఎం కేసీఆర్ అన్నిమతాల పండుగలను గౌరవిస్తూ దుస్తులు అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ సంవత్సరం రాష్ట్రంలోని రెండున్నర లక్షల నిరుపేద క్రైస్తవులకు బట్టలు పంపిణీ కార్యక్రమం



ప్రేమవిందు ఇచ్చే కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.

అందులో భాగంగానే నియోజకవర్గంలోని వేయిమంది నిరుపేద కుటుంబాలకు బట్టలు పంపిణీ చేయడం, ప్రేమవిందు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఆర్డీవో కృష్ణవేణి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీకందుల రేఖ గట్టయ్య, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, జఫర్‌గడ్‌జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, సీఐ అల్లె రాఘవేందర్, ఆర్‌ఐలు అర్జున్, రవీందర్, ఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.




## సండ్ర కృషితో ॥ పంచాయితీ భవనాలు మంజూరు

*పెనుబల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలానికి 11 నూతన గ్రామపంచాయితీ భవనాలు మంజూరైనట్లు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. మండల పరిధిలోని అడవిమల్లేల, కె.డబ్ల్యూ చౌడవరం, కందిమళ్ళవారి బంజర్, కరాలపాడు, కొత్త లంకపల్లి, పాత కుప్పెనకుంట్ల, పార్ధసారథిపురం, వి.ఎం. బంజర్, పాత అగ్రహారం, రామచంద్రాపురం, సూరయ్య బంజర్ తండా తదితర గ్రామపంచాయితీలకు నూతన గ్రామపంచాయితీ భవనాలు మంజూరు కావడం పట్ల ఆయా గ్రామపంచాయితీల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయితీల్లో గ్రామసభలు నిర్వహించుకోవడానికి, గ్రామ సంబంధిత రికార్డులను, తదితర సమాచారాన్ని భద్రపరచుకోవడానికి, గ్రామపంచాయితీ భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, పంచాయితీ రాజ్‌శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు సిఫారసు మేరకు వినతిపత్రాన్ని అందజేయగా గ్రామపంచాయితీ భనవాలు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, పంచాయితీ రాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఎమ్మెల్యే సండ్ర కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*పెనుబల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

సప్తపది కళ్యాణ మండపం నందు నేడు ఉదయం గం. 12.00లకు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు సకాలంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## సోనీ దశదిన కర్మకు హాజరైన మానవతారాయ్



*కల్లూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో శనివారం జరిగిన ధర్మసోత్ సోనీ దశదిన కర్మకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ హాజరై సోనీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనీ కుటుంబ సభ్యులు ధర్మసోత్ రాము, శ్రీను, బిక్క, దశరథ్ నాయక్, సైదా, రవి, హరిలతో పాటు దామాల రాజు, తేళ్ళూరి లాలయ్య, ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి భూక్య శివానాయక్, కిసాన్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి వెంకటరెడ్డి, ముస్లిం మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ, ముస్లిం మైనార్టి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ జానీపాషా, జిల్లెళ్ళ భాస్కర్‌రెడ్డి, గుగులోత్ సీతారాములు, గుగులోత్ కృష్ణ, పాగా బాబూరావు, ఎక్కిరాల పిచ్చయ్య, రవీంద్రబాబు, లాలు, మామిళ్ళపల్లి సత్యనారాయణ, మోహన్‌రావు, రాజు, శివ, మోరుబోయిన ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యాకూబ్‌పాషాకు గాయాలు

*తల్లాడ, ప్రబాతవార్త, డిసెంబర్ 17*

మండల పరిదిలోని అన్నారుగూడెంకి చెందిన తెరాస ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకూబ్‌పాషాకు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. శనివారం రాత్రి అన్నారుగూడెం నుండి తల్లాడకు బైక్ పై వెళ్తుండగా కాలువ సమీపంలో వెనుకనుండి ద్విచక్రవాహనం ఆయన బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాకూబ్‌పాషా చేతికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఖమ్మం ఆసుపత్రికి తరలించగా చేయి విరిగిందని వైద్యులు తెలిపారు.

# మండలంలో ఎమ్మెల్యే కందాళ విస్తృత పర్యటన



*నేలకొండపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*

మండలంలోని వివిద గ్రామాలలో శనివారం శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల బోదులబండ గ్రామం నందు మృతి చెందిన చల్లగుండ్ల రమేష్‌బాబు మృతిని పురస్కరించుకుని మృతుడి కుటుంబ సభ్యులను శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పరామర్శించారు. అంతకు ముందు మృతుడు చల్లగుండ్ల రమేష్‌బాబు చిత్రపటంకు ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆతర్వాత నేలకొండపల్లి గ్రామం నందు నాచేపల్లి పిఏసిఎస్ మాజీ చైర్మన్ పచ్చా తిరపతయ్య నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన హజరైనారు. అలాగే, చెరువుమాధారం గ్రామం నందు ఈశ్వరీమాత భవానీశంకర స్వామి దేవాలయంలో జరిగిన ఆరాధన మహోత్సవంకు ఆయన హజరై పూజలు చేసారు. అనంతరం, దేవాలయం అభివృద్ధి కోసం రూ.2లక్షలు విరాళంగా ఆయన అందచేసారు. ఆతర్వాత, పైనంపల్లి గ్రామ సమీపంలోని ఎస్‌విఎస్ ఫంక్షన్‌హాల్ నందు తిరుమలాపురంతండా గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ, వెంకటేశ్వరరావు దంపతుల కుమార్తె వివాహంకు ఆయన హజరై నూతన వధూవరులు రేవతి, శ్రీకాంత్‌నాయక్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కందాళ ఉపేందరరెడ్డి సతీమణి విజయమ్మ, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ల్లి ఎంపిపి వజ్జ రమ్య, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి, రాజారామ్‌పేట, బోదులబండ పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, పగిడిపర్తి శ్రీను, అనంతు కాశయ్య, చెరువుమాధారం ఎంపిటిసి మెంబర్ కనమర్లపూడి పుష్పలత, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, కనమర్లపూడి రాము, సూరేపల్లి వేణునాధం, కైలాసపు వెంకటేశ్వర్లు, మోరం మల్లయ్య, పగిడికత్తుల రాంబాబు, గార్లపాటి నర్సింహారావు, అనగాని నర్సింహారావు, పేరాల గాంధీ, ఆదాం, కుక్కల సామేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ పంచాయతీలో ఎండుతున్న మొక్కలు





*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహారం నీరుగారుతోంది. చెట్ల ద్వారానే వర్షాలు సక్రమంగా కురుస్తాయని, చెట్ల ద్వారా వాతావరణ సమతుల్యతతో మానవ మనుగడ సాధ్యమని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం జిల్లా ఉన్నతాధికారులు ప్రణాళికా బద్దంగా నిర్వహిస్తున్నారు. కానీ పంచాయితీరాజ్ సిబ్బంది అయినా ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయితీ కారనయదర్శులు ఇష్టానుసారం కొలువులు చేస్తూ ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయితీ కార్యదర్శులు ఇష్టానుసారం కొలువులు చేస్తూ గ్రామ పంచాయితీ అభివృద్దిని మరిచారు. మండల పరిధలోని ఎర్రగడ్డ గ్రామ పంచాయితీలో నర్సరీ ఖాళీ సంచులతో దర్శనమిస్తుంది. ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయితీ కార్యదర్శులు మొక్కల సంరక్షణ మరిచారు. వర్షాకాలం చివరి దశలో వర్షాలు సంమృద్ధిగా కురువడం వల్ల ప్రభుత్వం నెల రోజుల పాటు నిర్విరామంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని చేపట్టింది. మొక్కలను బ్రతికించడంలో సిబ్బంది విఫలం అయ్యారు. నర్సరీతో పాటు పల్లె పకృతి వనంలో మొక్కలు పెడుతున్నాయి. అయినా సిబ్బంది పట్టించుకోకుండా మళ్ళీ వర్షాకాలం రాగానే హడావిడిగా ప్రైవేట్ నర్సరీ నుండి మొక్కలను కొనుగోలు చేసి నాటే కార్యక్రమాలు చేపడుతున్నారు. నర్సరీలో మొక్కలు పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. లక్షలు ఖర్చు చేస్తుంటే ఫీల్డ్ అసిస్టెంట్లు , పంచాయితీ కార్యదర్శులు ప్రజాధనాన్ని వృధా చేస్తూ అమలు చేయడంలో అభివృద్ధి మరిచారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు నర్సరీలను పల్లె పకృతి వనాలను సందర్శించి ఫీల్డ్ అసిస్టెంట్‌లో కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని స్దానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

## పోలీస్ కమిషనర్ ను కలిసిన పిటిసి ప్రిన్సిపాల్



*మాముసూర్ ప్రభాతవార్త డిసెంబర్17:*

వరంగల్ పోలీస్ కమిషనర్ నూతనంగా భాధ్యతలు స్వీకరించిన వరంగల్‌పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ను మాముసూర్ పోలీస్ శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ మర్యాద పూర్వకంగా కలుసుకోని పూల మొక్కలను అందజేసారు. శిక్షణ కేంద్రం పనితీరు తో పాటు ప్రస్తుతం శిక్షణ కేంద్రం లో శిక్షణ పొందుతున్న వారి వివారాలను పోలీసు కమిషనర్ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.

## కుర్చీల వితరణ దాతలు ముందుకు రావాలి

*ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 17:*

దామెర గ్రామానికి చెందిన చీకటి రమేష్ ఆరు కుర్చీలు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు ఆరు కుర్చీలను బహుకరించారు. పాఠశాల చైర్మెన్ సాతురి కిష్టయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు.పాఠశాలకు కుర్చీలు అందచేసిన చేసిన రమేష్ కు దన్యావాదాలు తెలుపుతూ విద్యార్థులకు స్కూలు షూలు గుర్తింపు కార్డ్ బెల్ట్ లు కోసం ఎవరైనా దాతలు ముందుకు రావాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఉన్నప్పటికీ పాఠశాల యాజ్యమాన్యం ప్రత్యేకంగా విద్యార్దులకు ఆంగ్ల బోధన కోసం ఒక్క ప్రైవేట్ టీచర్‌కూగా ఏర్పాటు చేయునట్లు తెలిపారు.

## కాయకష్టం చేసే కార్మికులకు అండగా నిలబడాలి

*మాముసూర్ ప్రభాతవార్త డిసెంబర్ 17:*



శ్రమనే నమ్ముకొని కాయ కష్టం చేస్తూ ఒక్క వైపు కుటుంబాన్ని పోషించుకుంటూ మరో వైపు తన హక్కుల కోసం సంక్షేమ పథకాల లబ్ది కోసం అహర్నశలు అలసట లేకుండా ముందుకు నడుస్తున్న బిఎన్‌ఆర్‌ఎకెఎస్ సంఘు కార్మికులకు జిల్లా లోని పటువురు అండగా నిలబడాలని కార్మికుల కు చేరువై సమస్యల పరిష్కారణికై చర్చించు కొవడానికి వేదిక లాంటిది రాష్ట్ర స్దాయి లో ఒక భవన నిర్మాణం తలపెట్టిన సందర్బంగా ఆర్దిక సహాయం అందివాల్సిందిగా రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి కోరారు. సంఘు రాష్ట్ర భవన నిర్మాణానికి కాజిపేట మండల రైతు బందు సమితి కో ఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి పది వెయ్యిల రూపాయల ఆర్దిక సహాయం చేసినందను అతనికి పంకెర్ల కుమారప్వామి కృతజ్ఞతలు తెలుపూతూ కార్మికుల కోసం పలువురు ముందుకు రావాలని విజ్ఞాన్యాప్తి చేస్తూ కోరారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చెయ్యండి

*మాముసూర్ ప్రభాతవార్త డిసెంబర్ 17:*

ఖిలా వరంగల్ మండలం ఉర్సు గుట్ట సిఐటియూ కార్యాలయంలో ఆఫీస్ బేరర్ సమావేశం సిఐటియా వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎం.సాగర్ అధ్వర్యంలో జరిగింది. జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ 21న సిద్దిపేటలో జరిగే రాష్ట్ర మహసభలకు జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిజెపి పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజలపై పెనుబారం మోపుతూ ప్రభుత్వ రంగ సంస్దలను అమ్మి కార్పొరేట్ వ్యవస్దను పెంచి పోషిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజవ్యతిరేక విధానాలు ఎండగట్టి అంశంపై రూపకల్పన ఈ మహసభలో చేస్తామన్నారు.




## స్వాతంత్ర్య సమరయోధుడు రామయ్య మృతి



*నేలకొండపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*

చెన్నారం గ్రామంకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు నెల్లూరి రామయ్య (95) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు రామయ్యకు 5గురు కుమార్తెలు, 4గురు కుమారులు ఉన్నారు. ఈ మృతి సమాచరం తెల్సిన వెంటనే మధుకాన్ షుగర్స్ ఎండి నామా కృష్ణయ్య, ఆసంస్ద ప్రతినిధి నామా రామారావు, చెన్నారం పిఏసిఎస్ చైర్మన్ వందనపు నాగేశ్వరరావు, వివిద రాజకీయ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, చింతనిప్పు సైదులు, రచ్చా నర్సింహారావు, సూరపనేని రామకృష్ణ, మంకెన వెంకటేశ్వరరావు, పలువురు రైతులు మృతుడు రామయ్య భౌతికకాయంను సందర్శించి నివాళులు అర్పించారు.

## ఎమ్మెస్పీ దీక్షలను విజయవంతం చేయండి



*నేలకొండపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేషపెట్టి ఆమోదించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన మండల కేంద్రాలలో, 20వ తేదీన నియోజకవర్గం కేంద్రాలలో జరుగనున్న దీక్షలను విజయవంతం చేయాలని ఎమ్మెస్పీ జిల్లా కోకన్వీనర్ వంగూరి ఆనందరావు పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి నందు ఎమ్మెస్పీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెస్పీ జిల్లా కోకన్వీనర్ పగిడి కత్తుల ఈదయ్య, జిల్లా, మండల నాయకులు పొట్టపింజర బాలస్వామి, తోళ్ళ సురేష్, కుక్కల రవీంద్రబాబు, సూదుల ఏసు, పగిడికత్తుల లక్ష్మణ్, బండి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయండి



*తిరుమలాయపాలెం,డిసెంబర్ 17, ప్రభాతవార్త :*

తెలుగు రాష్ట్రలో అభివృద్ధికి పర్యాయపదంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలిచారని టీటీపీ ఖమ్మం పార్లీమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్ శనివారం పేర్కొన్నారు. పిండిప్రోలు శివారు పాపాయగూడెంలో టీడీపీ మండల అద్యక్షులు నామా ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఖమ్మం జిల్లా పర్యటన, బహిరంగ సభను పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దీనిలో భాగంగా ఆయన మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో పర్యటించి విస్తృత స్దాయి సమావేశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చేతుల నాగేశ్వరరావు, శ్రీనివాస్, చుండూరు రాజరాజేశ్వరి, పాలడుగు క్రిష్ణప్రసాద్, పుసులూరి రమేష్, శోభన్‌రావు, గోకినపల్లి సత్యం, రాజోజు, సోమయాచారులు, పొట్ల కిరణ్, దొంతగాని రమేష్, రేపాకుల ఉపేందర్, ప్రభాకర్, వెంకన్న, పిడియాల జనార్దన్, గుంటి రామక్రిష్ణ, యుగందర్, బుచ్చయ్య పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆస్తులు వారి సొంతమట..!

## -ఆటోలు అమ్ముకున్న చర్యలు ఉండవట..!!

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్17:** పాలక వర్గం లేదు. అధికారులపై అజమాయిషీ లేదు. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం అంతకన్న లేదు. స్వచ్ఛత పేరుతో అడ్డగోలుగా వాహనాలు, యంత్రాలు కొనుగోళ్లు. కొన్న వస్తువుల వినియోగంతో వారికి పని లేదు. కమీషన్ అధికంగా వస్తే చాలు. నిధులు వినియోగించేస్తారు. చేతి ఖర్చులకు మున్సిపల్ ఆస్తులు అమ్మేసుకుంటారు. అడిగే నాథుడు లేడని ఇష్టారాజ్యంగా సాగుతున్న మణుగూరు మున్సిపాలిటీపై ప్రత్యేక కథనం... మణుగూరు మేజర్ గ్రామ పంచాయతీ నుంచి 2005లో మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయింది. నాటి నుంచి పాలక వర్గం లేక అధికారుల పాలనలో ప్రజాధనం దుర్వినియోగం అవుతూ వారికి కాసుల పంట పండిస్తుంది. గడిచిన 17 ఏళ్లు అధికారుల పాలనలో ఎన్నో అక్రమాలు వెలుగు చూసిన ఉన్నతాధికారుల వద్ద నుంచి గట్టి చర్యలు కానరాలేదు. ఇటీవల కాలంలో మణుగూరు మున్సిపాలిటీలో కొంత మంది సిబ్బంది ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. అడిగే వారు లేరు అనుకున్నారో ఏమో ప్రజల అవసరాలు తీర్చడం కోసం కొన్న స్వచ్ఛ ఆటోలు ఎవరికి నచ్చినట్లు వారు అమ్మేసుకున్నారు. ఇదే విషయంపై "వార్త" దినపత్రిలో ప్రత్యేక కథనాలు ఆధారాలతో ప్రచురితం అయ్యాయి. అవినీతి వెలుగు చూసింది అన్న బెరుకు కూడా లేని మున్సిపల్ అధికారులు ఒక్క ఆటోను మాత్రం ఛేదించి "వార్త" పత్రికలో వచ్చిన సమాచారం ఆధారంగా కార్యాలయానికి చేర్చగలిగారు. ఇంతకు మించి ఆటోల అమ్మకంపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై వారి ఆగడాలకు అద్దం పడుతున్నాయి. గతంలోనే అనేక మంది సమాచార హక్కు చట్టం ద్వారా వాహనాల కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు అడిగిన ఇవ్వని సిబ్బంది ఉన్నతాధికారుల వద్ద విచారణకు సైతం హాజరయ్యారు. పాలకవర్గం లేని మున్సిపాలిటీలో అధికార పార్టీ నేతల జోక్యం



అధికం అయ్యిందని ఆరోపనలు అధికంగా ఉన్నాయి. కొందరు నేతలు సిబ్బందికి కొమ్ముకాయడం మూలంగానే అవినీతి రోజు రోజుకు పెరిగిపోతుందని ప్రజలు వాపోతున్నారు. సమస్యల పరిష్కారంపై ఏ మాత్రం శ్రద్ధ లేని సిబ్బంది మున్సిపల్ ఆస్తులపై హక్కులన్ని తమకే ఉన్నట్లు భావించి ఏకంగా బహిరంగ మార్కెట్‌లో అమ్మేసుకుంటున్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని ప్రజలు పట్టుపడుతున్నారు. ఆటోలు అమ్మినవారిపైనే కాక అన్ని కుంభకోణాలపై కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# జిల్లా అధ్యక్షుడు తప్పు చేశారు : జెడ్పీటీసీ

**● మండల నాయకత్వం దాన్ని సరి చేస్తుంది ● మండల అధ్యక్షుడుగా గోవిందరెడ్డి అర్హుడు కాడు ● ఏకాభిప్రాయంతో అధ్యక్షుడు పేరు అధిష్టానానికి పంపిస్తాం**

**చంద్రుగొండ, డిసెంబర్ 17 – ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శుక్రవారం ఆ పార్టీ జిల్లా అద్యక్షుడు పొదెం వీరయ్య మండల నుంచి గోవిందరెడ్డి పేరును నియమిస్తూ జారీ చేసిన ఆదేశాలను చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ శనివారం చంద్రుగొండలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తొందరపడి తప్పు చేశారని, ఆ తప్పును మండల కాంగ్రెస్ ఏకాభిప్రాయంతో అధ్యక్షుడిగా ఒక పేరును అధిష్టానానికి పంపిస్తామని, అతడినే అధ్యక్షుడిగా నియమించే విధంగా శుక్రవారం చంద్రుగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రకటించిన గోవింద రెడ్డితో స్వచ్ఛందంగా మండల నాయకులంతా ఒప్పించి ఏకాభిప్రాయంతో ఎంపిక చేసిన వ్యక్తిని అధ్యక్షుడిగా ఎన్నుకునే విధంగా చర్చించుకొని త్వరలోనే చంద్రుగొండ కాంగ్రెస్ మండల అద్య క్షుడిగా ప్రకటిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ... మండలంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు అందరూ చర్చించుకొని జిల్లా అద్యక్షుడు చేసిన తప్పును సరి చేసేందుకు చంద్రుగొండ మండలం ముఖ్య కార్యకర్తల సమా వేశం నిర్వహజంచామన్నారు. ఒకరిద్దరు తప్ప మండలంలో మొత్తం ఒకే తాటిపై ఉన్నామన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని ఏ వ్యక్తిని అదిష్టానం ఎంచుకు ంటారో వారికి పూర్తి సహకారం ఉంటుం దన్నారు. ఎలాగో ఎమ్మెల్యే అభ్యర్థిని కానీ జిల్లా అద్యక్షుడు పేరును మీ ఎంపిక చేసే అవకాశం లేదు.. అన్నా రు. పార్టీ సీనియర్ నాయకులు రమ ణ, మాజీ ఎంపీపీ జి.బాబు, ఎంపీటీసీ లలిత, దయాకర్‌రావు, సీహెచ్ రాములు, రవి, సోమయ్య, అప్పారావు, నరసింహా రావు, అన్వర్, బాబా, వినోద్, సురేష్, నరసింహారావు, అభి, సుంద్రు విజయ్‌లు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో 38 గ్రామ పంచాయతీ భవాలు మంజూరు

## సీఎం కేసీఆర్, పీఆర్ శాఖ మంత్రి లకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామ పంచాయతీలలో ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధుల సొంత భవనాలు లేక సమావేశాల సమయంలో నానా ఇబ్బందులు పడుతూకాలం వెల్లదీస్తున్నారు. వీరు పడే ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకెళ్లి నూతన పంచాయతీ భవనాలు ఏర్పాటు చేయాలని కోరగా, ఎట్టకేలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సర్పంచ్‌లు మరియు గ్రామస్థులు సొంత భవనాలు లేక పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎట్టకేలకు ఈ దిగువ తెలిపిన గ్రామాలలో 38 గ్రామ పంచాయతీ బిల్డింగ్‌లను మంజూరు చేయించి ఆయా గ్రామ పంచాయతీ ల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థుల కల సాకారం చేశారు. ఐదు మండలాలకు ఐదు గ్రామ పంచాయతీలలో తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ నుంచి 38 గ్రామ పంచాయతీలకు నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు కావడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించుకునేందుకు, గ్రామాలకు సంబ ంధించిన తదితర రికార్డుల సమాచారాన్ని భద్ర పరుచుకునేందుకు గ్రామ పంచాయతీ భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పంచా యతీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రబల్లి దయా కరర్‌రావుకు గతంలో వినతిపత్రాన్ని అందజే యగా, ఈ మేరకు సత్తుపల్లి నియోజకవర్గంలో ఐదు మండలాల్లోని 38 గ్రామ పంచాయతీలకు నూతన పంచాయతీ భవనాలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. గ్రామ పంచాయతీల సామర్థవంతమైన నిర్వహణకు, మౌలిక సౌకర్యంగా పంచాయతీ భవనాల మంజూరు పట్ల సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావులకు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని హనుమాతండా, చెన్నూరు, గోకవరం, కప్పల బంధం, కిష్టయ్య బంజర, ఈస్ట్ లోకవరం, వెస్ట్ లోకవరం, మర్లపాడు, పుల్లయ్య బంజర్, ఓబుల్ రావు బంజర్, పెనుబల్లి మండలంలోని



అడవి మల్లేల, కెడబ్బూ చోడవరం, కందిమల్ల వారి బంజర్, కరాలపాడు, కొత్తలంకపల్లి, పాత కుప్పన కుంట్ల, పార్థ సారథిపపఉరం, విఎం బంజర్, పాత అగ్రహారం, రామ చంద్రాపురం, సూర య్య బంజర్ తండా, సత్తుపల్లి మండలం లోని గౌరిగూడెం, కొ త్తూరు, తాల్లమడ, రేగళ్ల పాడు, రామ గోవిందాపురం, తల్లాడ మండలం లో అంబేద్కర్ నగర్, గోపాలపేట, మంగా పురం, మల్సూర్ తండా, రామచంద్రాపురం, వేంసూరు మండలంలోని చిన్నమల్లేల, చౌడవరం, జయలక్ష్మీపురం, రాయుడుపాలెం, శంభు నిగూడెం, చౌడవరం తండా, వైఎస్ బంజర్ గ్రామాలలో పంచాయతీ భవనాలు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. నూతన గ్రామ పంచాయతీ భవనాల మంజూరు గ్రామాల సర్పంచ్‌లు ఒగ్గు విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి, మంద పాటి ముత్తారెడ్డి, బివి. శ్రీనివాసరావు, వి.. విజయ్, ఎం. నాగమణి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీలకు ఉపాధిని కల్పించాలి




**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** బీసీలకు ఉపాధికల్పనకై ప్రభుత్వాలు పాటుపడాలని దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శనివారం మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు గౌరవ శ్రీ ఆర్ కృష్ణయ్య పాల్గొని ప్రసంగించారు. బీసీలకు రాజ్యాంగ వాటా, బీసీలకు ఉపాధికల్పన, వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు అత్యధిక సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి జిల్లా నుంచి జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి గణేశ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్,
కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్,
వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్
సెల్ : 8008003364
బ్యూరో చీఫ్
సెల్ : 9059102555